నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

మంగళవారం 20 జూన్ 2023 | 1

శ్రీనారాయణ హై స్కూల్‌లో హరితోత్సవం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ లో సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ స్రవంతి, కరస్పాండెంట్ ఎ భానుచందర్, డైరెక్టర్ రవి . మాట్లాడుతూ చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. చెట్లు పెట్టడం వల్ల వర్షాలు సమృద్ధిగా పడతాయి అన్నారు. దీంతో రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. చెట్లు నాటడమే కాదు వాటిని కాపాడాలన్నారు.



చెట్టును ఢీకొన్న బైక్.. తల్లి, కొడుకు ఇద్దరు దుర్మరణం

నవతెలంగాణ- తాడ్వాయి



ప్రమాదవశాత్తు బైక్ చెట్టును ఢీకొట్టడంతో తల్లి, కొడుకు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమీపంలో తాడ్వాయి వస్త్ర మధ్యలో 163వ జాతీయ రహదారి పై సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వేగంగా వెళుతున్నది ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. వివరాల్లోకెళ్తే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునారికాని(కావిరి) రమాదేవి(43), సునారికాని స్టీవెన్(19) తల్లి కొడుకులు ములుగు జిల్లా కేంద్రంలో పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళు న్న క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. సమాచారం తెలుసుకున్న తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్ నాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గాంధీనగర్‌లో మట్టి దందా...!

చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తరలింపు

నవతెలంగాణ-గణపురం



గాంధీనగర్ గ్రామంలో మట్టి దందా కొనసాగిస్తున్నారు. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో రైతుల పేరు చెప్పి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. రెండు జెసిబిలు పెట్టి గణపసముద్రం చెరువు మట్టిని బుర్రకాయల గూడెం గ్రామంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. మండలంలోని గాంధీనగర్ గ్రామంలోని జెమేదార్ కుంట, బుర్రకాయల గూడెం గ్రామ సమీపం గణప సముద్రం చెరువులో వారం రోజులుగా రెండు జెసిబి లు ఏర్పాటు చేసి 30 నుండి 40 ట్రాక్టర్లతో రాత్రింబవండ్లు మట్టి దందా కొనసాగిస్తున్నారు. అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో మట్టి దందాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. గణపసముద్రం చెరువు మట్టి ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దాదాపు 1000 ట్రాక్టర్ ట్రిప్పుల వరకు మట్టిని ఇటుక బట్టీలకు తరలించారు. రైతుల పేరు చెప్పి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. రైతులు చెరువు మట్టిని వారి పంట పొలాల్లో పోసుకుంటున్నారని అధికారులకు చెప్పి వారం రోజులుగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఇదేమిటని అడిగితే రైతులు పంట పొలాలకు పోసుకుంటున్నారని రైతులు బతుకొద్దా అంటూ జెసిబి ట్రాక్టర్ ఓనర్లు చెప్పడం గమనార్హం. రైతుల పేరు చెప్పి అక్రమంగా మట్టి దందా కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మట్టి దందా గాంధీనగర్ గ్రామంలో ఒక ముఠాగా ఏర్పడి ఈ దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. గణప సముద్రం చెరువు నుండి ఇటుక బట్టీలకు తరలించిన మట్టిని సీజ్ చేయాలని ఇటుక బట్టీల వ్యాపారిని అరెస్టు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రెండెకరాల భూమి కబ్జా ...!

మండలంలోని గాంధీనగర్ గ్రామంలోని గుట్టను తోలుస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా రాత్రి పూట జెసిబి లు పెట్టి గుట్టను తవ్వి చెదను చేస్తున్నారు. దాదాపు రెండు ఎకరాల భూమిని కబ్జా చేశారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో గుట్ట మొత్తం కబ్జాకు గురైంది. కొన్ని రోజులుగా గాంధీనగర్ గ్రామములో ఉన్న గుట్టకు జెసిబి లు పెట్టి అక్రమంగా మొరాన్ని తరలిస్తున్నారు. మొరం. భూమికి ఆనుకొని సాపు చేయడంతో ఈ తతంగం బయటపడింది. వాస్తవానికి గుట్ట మొరం కొన్ని సంవత్సరాలుగా జెసిబి లు ఏర్పాటు చేసి మొరం తరలిస్తున్నారు. అయితే తరలించేది మొరమే కదా అని చూసి చూడనట్లుగా ఉండడంతో అందులో ఒక కొత్త కోణం బయటపడింది. దాదాపు రెండు ఎకరాల భూమిని చెదను చేసినట్టు తెలిసింది. మరింత చదను చేసేందుకు ప్రయత్నించగా సోమవారం అక్కడికి వెళ్లిన విలేకరులను చూసి జెసిబి 20 ట్రాక్టర్లతో పారిపోయారు. అక్కడికి వెళ్లి చూడగా భూమిని చెదను చేసి కబ్జా చేసినట్లు స్పష్టంగా కనబడుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చెదను చేసిన భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



భవిష్యత్తు తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించాలి

రాష్ట్ర గిరిజన మహిళ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-భూపాలపల్లి



మన భవిష్యత్తు తరాలకు నివాసయోగ్యమైన పర్యావరణాన్ని అందించాలని, దీనికోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర గిరిజన మహిళా సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం భూపాలపల్లి నూతన కలెక్టరేట్ ముందు 36 లక్షల 50 వేలతో ఏర్పాటుచేసిన ఆక్యు పెంచర్ పార్కును మంత్రి ప్రారంభించారు. నూతనంగా నిర్మాణం అవుతున్న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించి పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ చివరి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చే ప్రారంభించుకునే విధంగా పనులు వేగవంతంగా సాగాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. అనంతరం అటవీశాఖ ఆచార్య జయశంకర్ అర్బన్ ఎకో పార్క్ లో మొక్కలు నాటి అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి తిలకించి తెలంగాణ హరితోత్సవం వేడుకలలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ కవర్ పెంచేందుకు 2015లో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. జిల్లాలో 73శాతం అటవీ ప్రాంతం ఉందని, దీనిని పూర్తి స్థాయిలో సంరక్షించుకోవాలని తెలిపారు. జిల్లాలో 241 పల్లె ప్రకృతి వనాలు, 2 అర్బన్ ఫారెస్ట్ పార్కులు ఏర్పాటు చేసి విస్తృతంగా మియావాకి పద్ధతి ద్వారా మొక్కలు నాటామని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సైతం మొక్కలు పెంచడానికి, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ దిశానిర్దేశంతో 273 కోట్ల మొక్కలు నాటారని, ప్రపంచంలోనే 3వ అతి పెద్ద ప్రయత్నం ద్వారా రాష్ట్ర గ్రీన్ కవర్ 7.7 శాతం పెరిగిందని అన్నారు. 9 సంవత్సరాల రాష్ట్రాన్ని చైనా, బ్రెజిల్ వంటి దేశాల సరసన నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... రొడ్డుకు ఇరువైపులా పచ్చని చెట్లు ఉంటే మనం తెలంగాణ లో ఉన్నట్లు అని ఇతర రాష్ట్రాలకు చెందిన ట్రక్ డ్రైవర్లు చెబుతున్నారని, ఇది గత 9 సంవత్సరాలుగా మనం సాధించిన ఘనత అని తెలిపారు. వాతావరణంలో గణనీయ మార్పులు వచ్చాయని , దిని నివారణకు మొక్కల పెంపకం ఒకటే మార్గమని పేర్కొన్నారు. ఆదాయం పరిశ్రమలతో పాటు బయోడైవర్సిటీ సైతం చాలా కీలకమని, పరిరక్షణ కోసం వ్యక్తితంగా మనమంతా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసుకొని, బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, అటవీ పునరుద్ధరణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని అన్నారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలను నీతి ఆయోగ్ థింక్ ట్యాంక్ అభినందిస్తూ మిగిలిన రాష్ట్రాలను అనుసరించాల్సిందిగా సూచించిందని, స్థానిక సంస్థల్లో 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ కేటాయించి పచ్చదనం పెంచే దిశగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో (వ్యాసరచన, డ్రాయింగ్) గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీ లలో ఉత్తమ సేవలు అందించిన వచ్చెర్లకు, అటవీ శాఖ సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, వరంగల్ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి,అదనపు కలెక్టర్ టి.ఎస్. దివాకర , ఎస్పీ సురేందర్ రెడ్డి, డి ఎఫ్ఓ లావణ్య, మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రాణి సిద్దు, జెడ్పి వైస్ చైర్‌పర్సన్ కె.శోభ, మున్సిపల్ వైస్ చైర్మన్ హరిబాబు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి రమేష్, డిఆర్‌డిఓ పిడి, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, కౌన్సిలర్లు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీవో హత్యపై సిట్టింగ్ జెర్సీతో విచారణ చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ జనగామ జిల్లా కమిటీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబ రాజు యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఆర్టిఐ కార్యకర్త నల్ల రామకష్ణయ్య దారుణ హత్యను ఖండిస్తున్నామన్నారు. రామకష్ణయ్య హత్యతో కుటుంబం చిన్నాభిన్నం అయినందున వారి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండలంలో అధికారులు పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల పక్షాన ఉండి ఆర్టిఐ కార్యకర్తగా సమాచారం సేకరించి పోరాడుతున్న రిటైర్డ్ ఎంపీడీవో రామకష్ణయ్యను తన భూ కబ్జాల అక్రమాలకు అడ్డుగా ఉన్నాడని హత్య చేసిన జడ్పి వైస్ చైర్మన్ గిరబాయిన భాగ్యలక్ష్మి భర్త గిరబోయిన అంజయ్యను, కష్ణయ్య కుటుంబం ఆరోపిస్తున్న ఇతర అధికార పార్టీ నాయకులపై హత్య, కుట్ర నేరం కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గోపాల్ నగర్ లోని సర్వే నెంబర్ 174 లో ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇవ్వాలన్నారు. ఈ విషయంపై అనేకమార్లు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు రెవెన్యూ అధికారుల దష్టికి తీసుకుపోయి ఫలితం లేకుండా పోయిందన్నారు. రెవెన్యూ అధికారుల అలసత్వం అధికార పార్టీకి కొమ్ము కాయడం వల్లనే ఈరోజు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడి పనిచేస్తున్న రామకష్ణయ్య హత్యకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నైతిక బాధ్యత వహించి జరబోయిన అంజయ్య భార్య అయిన గిరబోయిన భాగ్యలక్ష్మిని జడ్పీ వైస్ చైర్మన్ పదవి నుండి తొలగించి జెడ్పిటిసి సభ్యత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుడు గిరబోయిన అంజయ్య భూఅక్రమదారునికి మద్దతుగా ఉండి పరోక్షంగా ఈహత్యకు కారకుడైన బచ్చన్నపేట ఎస్సై నవీన్ కుమార్ ను విధుల నుంచి డిస్మిస్ చేయాలన్నారు. ఈ ఘటనపై రామకష్ణయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ, పేదలకు భూమి దక్కి దోషులకు కఠినంగా శిక్ష పడేంత వరకు కలిసుంటే సంఘాలను సంస్థలను ప్రతిపక్షాలను కలుపుకొని పోరాటం కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు బోడ నరేందర్, బచ్చన్నపేట సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ నరేష్ నరసింహులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దడిగ సందీప్, గిరిజన సంఘం జిల్లా నాయకులు అజ్మీర సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి



ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-మట్టెవాడ

నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాటావేదిక డిమాండ్ చేసింది. సోమవారం ఖిలా వరంగల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ రంగయ్య పాల్గొని మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు అందరికీ కేటాయించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు పేద ప్రజలకు నిరుపేదలకు 120 గజాల స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని అప్లికేషన్లు పెట్టుకున్న ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, పెళ్లయిన ప్రతి కుటుంబానికి కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదు అన్నారు. 58, 59 జీవో ప్రకారం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ డివిజన్లలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకొచ్చాయని అన్నారు. ఇందులో ఇండ్ల కిరాయిలు కట్టలేక పని లేక దుర్భరమైన జీవితాలు గడుపుతూ ఇబ్బందులు పడుతున్నారని సర్వేలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. బీసీ కుల వత్తిదారులకు లక్ష రూపాయలు లోను ఇస్తామని ప్రకటించారని, జూన్ 21 వరకే చివరి తేదీ ప్రకటించడంతో క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లు సమయానికి రాక బీసీ కులవత్తులు అయోమయంలో పడుతున్న పరిస్థితి ఉందన్నారు. జూలై 21 వరకు గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఎన్నిక వాగ్దానాలను తక్షణమే అమలు పరచకుంటే జిల్లా కలెక్టరేట్ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈనెల 21న జరిగే బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల ప్రత్యూష భవాని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, పిఎస్ఎం జిల్లా కార్యదర్శి దుర్గయ్య ఎండి సాజియా, రాధిక, గున్నాల ప్రభాకర్, ఓడెల్ ఆవాజ్ నాయకులు ఎండి యాకు పాషా, దివ్య సరిత, జుబేదా, వాణి తదితరులు పాల్గొన్నారు.



ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలి...

భూపాలపల్లి టౌన్ : ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు చెన్నూరి రమేష్ కోరారు సోమవారం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆర్ఐకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అఖిలభారత మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోమల ,లక్ష్మి మాట్లాడుతూ ఈనెల 18 నుండి ఈనెల 27 వరకు ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో బస్సు జాతా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ బస్సుజాత ఈనెల 20 న భూపాలపల్లి పట్టణానికి రానుందని . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు గుడిసె వాసులందరికి పట్టాలిచ్చే అంతవరకు ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్ హెచ్చరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన కూడు గూడు గుడ్డ సౌకర్యాలు ప్రజలందరికీ అమలు చేయాలని కోరారు. బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రమజీవులను అనసి వేస్తుంది వర్గానికి ఊడిగం చేస్తుందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక దళిత ,వ్యతిరేక గిరిజన వ్యతిరేక వెనుకబడిన తరగతుల వ్యతిరేకత విధానాల్ని మానుకోకపోతే రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. మహిళా సంఘం నాయకురాలు రజిత, సిఐటియు నాయకులు శ్రావణ్, గొర్రెల మేకల దారుల సంఘం నాయకుడు సకినాల మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు క్రాంతి, రైతు సంఘం నాయకుడు మల్లయ్య, ఎస్ఎఫ్ఐ నాయకుడు రాజు, పట్నం నాయకుడు వి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

గణపురం : ఇండ్లు ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్ అన్నారు. సోమవారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ తో తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గణపురం మండలంలో ఉన్న నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలన్నారు. గతంలో పట్టా పొందిన పేద వాళ్లకు ఇండ్లు జాగా సరిహద్దులను నిర్ణయించి భూమిని అప్పగించాలన్నారు. సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్కే జానీ. కార్యదర్శి ఆకుల రవి, ఉపాధ్యక్షులు హమీద్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు సునీల్, ప్రధాన కార్యదర్శి కవిత, ఉపాధ్యక్షురాలు రజిత, ఐద్వా నాయకురాలు ప్రీతి, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో...

మల్హర్‌రావు : భూమిలేని నిరుపేద కుటుంబాలకు 125 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘము నాయకులు మండల తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని అందజేశారు. భూమిలేని పేదలకు 125 గజాల ఇంటి స్థలాన్ని పట్టా చేసి,ఇంటి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1లక్ష, రాష్ట్ర ప్రభుత్వం రూ.5.50 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సఘం నాయకులు గాజు శ్రీనివాస్, గుడారి అశోక్, నూనేటి తిరుపతి, కాసాని మహేందర్,కాసాని కుమార్ స్వామి,ఉప్పుల శివకుమార్,వడ్లూరి రమణా చారి,అప్పల శ్రీనివాస్,నగంటి రమేష్, నర్సింగ్, మెతుకు స్రవంతి పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలని తహసీల్ధార్‌కు వినతి

కాటారం : తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం కాటారం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు ఆత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఇండ్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వ నిర్బంధం వెంటనే ఆపాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములలో ఇండ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని కోరారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు స్మరన్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి హకీమ్, ప్రజా సంఘాల నాయకులు శ్రీలత, మంగమ్మ, స్వప్న, పాల్గొన్నారు.

మహాముత్తారం : ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపులో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, సిఐటియు మహిళా సంఘం హైద్వా డివైఎఫ్ఐ కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ 2020సంవత్సరం కంటే ముందే ఇండ్లు కట్టుకొని ఉండాలని లబ్ధిదారుల పేరు మీద ఏదైనా ఒక ఆధారం ఉండాలని నిబంధన పెట్టారని, ఫలితంగా ఇండ్లు కట్టుకున్న పేదలకు ఈ జీవో ప్రకారం పేదలు పట్టాలు పొందే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఈ జీవో లో ఉన్న నిబంధనలు రద్దు చేయాలని కోరారు. జులై 3న కలెక్టరేట్ ఆఫీస్ ముందు ఇండ్లు స్థలాలు డబల్ బెడ్రూంలసాధన కోసం జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం ఉపాధ్యక్షులు రాధారావు మల్లయ్య, సీఐటీయూ మండల నాయకులు ఎం రాజన్న, శ్రీనన్న, ఆదివాసి గిరిజన సంఘ నాయకులు పొలం రాజశేఖర్,రైతు సంగం గ్రామ శాఖ మహా ముత్తారం అధ్యక్షుడు పుట్టల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జయశంకర్ భూపాలపల్లి ఎస్పి జె. సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, ఇందుకోసం అందరూ విధిగా మొక్కలు నాటాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ లు, సర్కిల్ కార్యాలయాలు, డిఎస్పీ , ఎస్పీ కార్యాలయాలతో తో పాటు వివిధ విభాగాల్లో తెలంగాణ హరితోత్సవాన్ని ఎస్పి సురేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటి సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే హరితహారం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించి కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడానికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ(అడ్మిన్) వి. శ్రీనివాసులు, అదనపు ఎస్పీ (ఎ.ఆర్) వీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, పెద్దన్నకుమార్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు, విద్యార్థుల మెను బడ్జెట్ పెంచాలి

మధ్యాహ్న భోజన పథకం కార్మికులయూనియన్ నాయకులు బొట్ల చక్రపాణి

నవతెలంగాణ- హనుమకొండ



మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు మరియు విద్యార్థుల మెను కు బడ్జెట్ ను వెంటనే పెంచాలని సీఐటయూటీఈ జిల్లా ఉపాధ్యక్షులు, మధ్యాహ్న భోజనం యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల చక్రపాణి, ఎస్ రజిత డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ సమస్యలపై డిఈఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో రూ.2,000 పెంచుతున్నట్లు ప్రకటించారని కానీ నేటికీ 18 నెలలు అయినప్పటికీ ఇప్పటికీ వేతనాల జీఓ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలకు సంబంధించిన జీఓఎంఎస్ నెం. 8 విడుదల చేసినప్పటికీ ఆ జీఓలో నిర్దిష్టంగా ఎప్పటి నుండి జీఓ అమలు చేస్తారో స్పష్టత లేదని, దీంతో కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన వేతనాలు నేటి వరకు ఎరియర్స్ తో సహా చెల్లించాలని ,పెండింగ్ 6నెలల బిల్లులను మంజూరు చేయాలని అన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, లేదా ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి, కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రోజూ 3 కోడి గుడ్లు పెట్టలేదన్న సాకుతో కార్మికులను వేధిస్తూ తొలగిస్తున్నారన్నారు. మరో ప్రక్క గుడ్డు పెట్టడానికి అంగీకరించని స్వచ్ఛంద సంస్థలపై ప్రేమ చూపిస్తున్నారన్నారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో శేరిలింగంపల్లి, గండిపేట, మొయినాబాద్, రాజేంద్రనగర్ మండలాల్లో 190 పాఠశాలలను అక్షయ పాత్రకు ఇవ్వాలని నిర్ణయించారని, ఇది అమలైతే కార్మికులందరూ రోడ్డున పడతారనిఅన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గుడ్డుకు కూడా అదనంగా బడ్జెట్ కేటాయించాలని లేదా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని అన్నారు. జూన్ 20 నుండి కొత్త మెనూ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం హుకుం జారీ చేసిందని, ఇప్పుడున్న మెనూకే కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదని అన్నారు. కొత్తగా కిచిడీ, మిక్స్ వెజిటబుల్ కర్రీ, వెజిటేబుల్ బిరియాని, వారానికి 3 కోడి గుడ్లు పెట్టాలని నిర్ణయించారని అందుకు బడ్జెట్ కేటాయించకుండా కొత్త మెనూ పెట్టడం సాధ్యం కాదన్నారు. కొత్త మెనూకి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే శాంత, ఎస్ అరుణ, అన్వర్ సుల్తానా, లక్ష్మిడి.సుశీల మేర్రి సరోజన సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.





తాసిల్ధార్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భూముల సర్వే కోసం వెళ్లిన తాసిల్దార్ ఇమ్మానియేల్ పై దాడి చేసిన వారిని శిక్షించాలని కోరుతూ టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ధర్నా, జిల్లా కేంద్రంలోని ఉద్యోగులంతా కలెక్టరేట్‌లో బైఠాయింపు, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులు తాసిల్దార్‌పై దాడిని ఖండించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో సంఘం నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం భద్రత రక్షణ కల్పించాలని అన్నారు. జిల్లాలో విధులు నిర్వహించే ఉద్యోగుల పట్ల ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. ఏదైనా వేదాభిప్రాయాలు ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆదేశాలను ఉద్యోగులు పాటిస్తారే తప్ప వారికి సొంతంగా ఎలాంటి కక్షపూరిత వ్యవహారాలు ఉండవని తెలిపారు. దాడులు సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు .

భూపాలపల్లి టౌన్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కోర్ట్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం కేటాయించిన స్థల పరిశీలనకు వెళ్ళిన స్థానిక తహశీల్దార్ ఇమ్మానియల్‌పై దాడికి పాల్పడిన నవీన్, ప్రవీణ్ లపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు సోమవారం భోజన విరామ సమయంలో కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు టి.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎండి.ఇక్బాల్, కలెక్టరేట్ ఏవో బి.మహేశ్ బాబు, కోశాధికారి ఎంఎ.రజాక్, తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు సిపిఓ సామ్యూల్, కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ బడిబాట



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కుదురుపల్లి, రాపెల్లికోట, అన్నారం కాళేశ్వరం అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం సిడి పిఓ రాధిక ఆదేశాల మేరకు అంగన్వాడి బడిబాట కార్య క్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల తల్లులకు ప్రీస్కూల్ పై అవగాహన కల్పించారు. స్కూల్ టైం టేబుల్,వర్క్ బుక్,కిట్ మెటీరియల్ వినియోగం పై వివరించారు. రెండున్నర సంవత్సరంలో పిల్లలకు అంగన్వాడి సెంటర్ కు పంపించాలని, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాలకు పంపించాలని సూచించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసర్పంచులుకోట లక్ష్మి సమ్మయ్య రమాదేవి చంద్రశేఖర్ రాజక్క, సమ్మయ్యవసంత మోహన్ రెడ్డి ఎంపిటిసిమంచినీళ్ల దుర్గయ్య సూపర్వైజర్ నాగరాణి అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, శ్రీదేవి, స్వరూప శ్రీలత, సుశీలరాణి,జ్యోతి, రమ పాల్గొన్నారు.

ఇప్పలపల్లిలో పైప్‌లైన్ లీకేజీ...



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామపంచాయితి పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే ప్రధాన రొడ్డుపై గ్రామంలో సరాపర అవుతున్న పంచాయితీ రాజ్ పైప్ లైన్ లీలేజీలు కావడంతో తాగునీటికి ప్రజలు అల్లాడుతున్నామని గ్రామస్తులు ఆరోపించారు. పైప్ లైన్ లీకేజీల కావడంతో మురుగునీరు సరాపరా అవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. నీటి పండగ చేహిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు కనిపించడం లేదని ప్రశ్నిస్తున్నారు.గ్రామంలో నెల రోజుల క్రితం పైప్ లైన్ లీకేజీ కావడంతో తాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి, మరమ్మతులు చేపట్టాలని మండల స్థాయి అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా లీకేజీల మరమ్మతులు చేపట్టాలని లేదంటే ఎంపిడిఓ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారించాలి

జిల్లా అదనపు కలెక్టర్ వైవీ గణేష్

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ కే రమాదేవితో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం 53 దరఖాస్తులు వచ్చాయి. అందులో 23 రెవెన్యూ శాఖకు, 6 2-బిహెచ్ కే, 10 వివిధ రకాల పెన్షన్లు సమస్యలపై, 14 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ , ఎల్డియం రాజ్ కుమార్ ల్యాండ్ సర్వే అధికారి రాజ నర్సయ్య, జిల్లా సైన్స్ ఆఫీసర్ జయదేవ్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్రంలో ఇంటి స్థలాలు, ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే కేటాయించాలని కోరుతూ తెలంగాణ పోరాట ప్రజాసంఘాల పిలుపుమేరకు మండల రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ సుమన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పోరాట ప్రజా సంఘాలు పోరాట వేదిక రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. పేదల పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని హామీలు ఇచ్చిందే కానీ అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తక్షణమే ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షలు కాకుండా రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 26 జిల్లాలలో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో వేసుకున్న భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సీపీఐ(ఎం)ఐ మండల నాయకులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



దొంగతనానికి వెళ్లిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజుపల్లి గ్రామానికి చెందిన పులికంటి వీరయ్య (41) దొంగతనానికి వెళ్లి సోమవారం మృతిచెందిన సంఘటన బసవరాజు పల్లిలో చోటుచేసుకుంది. బసవరాజు పల్లి ఓసి త్రీలో బొగ్గు ట్రబ్బు బిల్స్ (ఎస్ డి ఎల్ యంత్రం) పనిచేయకపోవడంతో వాటిని సింగరేణి అధికారులు ఒక మూలకు పడేశారు. దాన్ని దొంగలించేందుకు బసవరాజు పల్లి గ్రామానికి చెందిన పులికంటి వీరయ్య. అంగడి స్వామి. ఇద్దరు ఆ పరికరం వద్దకు వెళ్లారు. ఆ పరికరం దాదాపు 100 కిలోలు బరువు ఉండడంతో ఒక కర్రకు తాళ్లతో కట్టుకొని భుజాల మీద ఎత్తుకొని తీసుకెళ్తుండగా మార్గమధ్యలో పొలం కాలువ అడ్డు రావడంతో వీళ్ళు పట్టుకున్న కర్ర ఎత్తు వంపులై కర్ర ఒరిగి వీరయ్య మీద ఆ యంత్రం పడడంతో వీరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి అక్కడి నుండి పారిపోయాడు. సోమవారం ఓసి త్రీ కి వెళుతున్న కార్మికులు గమనించి చుట్టుపక్కల వారికి సమాచారమివ్వడా గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై అభినవ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



'మండల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-మహాదేపూర్

మండలం లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం తాసిల్దార్ మాధవికి సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్, సీఐటీయు మహాదేవపూర్ మండల కార్యదర్శి ఆడప సంతోష్ మాట్లాడుతూ... కుదురుపల్లి,పల్గుల, కాళేశ్వరం, కుంట్లం, కన్నెపల్లి ఎడపల్లి తోపాటుమండల వ్యాప్తంగా గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. గతం లో పడిన బారి వర్షాల కారణంగా అధిక పంట నష్టం, ఇల్లు కూలిపోవడం లాంటివి జరిగాయన్నారు. ఇప్పటి వరకు బాధితులకు నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సమస్యలు రాకుండా గోదావరి తీరనా అనకట్ట నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. 57 సంవత్సరాలు దాటినా వారికి ఆసరా పెన్షన్ ఇవ్వాలన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజీలో బాత్రూమ్స్, తాగునీరు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ , రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ మాధవికి వినతిపత్రం ఇఛ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరితోత్సవం

మొక్కలు నాటిన అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- తాడ్వాయి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఘనంగా హరితోత్సవ కార్యక్రమంలో నిర్వహించారు. ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, మండల అభివృద్ధి అధికారి సత్యాంజనేయ ప్రసాద్, అటవీశాఖ అధికారులు సత్తయ్య, చౌకత్ అలీ, మిగతా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అధ్యక్షతన మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ప్లాంటేషన్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీశాఖాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరు గ్రామ గ్రామాన మొక్కలు విరివిరిగా నాటి, వాటిని సంరక్షించాలని తెలిపారు. అలాగే మేడారంలోని ఆదివాసి మ్యూజియం లో అసిస్టెంట్ క్యూరేటర్ కుర్సం రవి అధ్యక్షతన స్థానిక సర్పంచ్ చిడం బాబురావు, కాటాపూర్ పాఠశాల, హాస్టల్ ఆవరణలో స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సజ్జన్లాల్, వార్డెన్ ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫారెస్ట్ అధికారులు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యూత్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్, డిఆర్డిఏ నాగ పద్మజ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికీ 9 విడతలుగా మొక్కలు నాటామన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీలో పెంచిన మొక్కలను విద్యార్థినులకు పంచారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటారు. సర్పంచ్ లక్ష్మి జోగా నాయక్, ఈజీఎస్ ఏపీవో ప్రసూన, ఎంఈఓ దివాకర్, ఉపసర్పంచ్ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి శంకర్, బాలికల పాఠశాల ,ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండలంలోని 24 గ్రామపంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలలో భాగంగా సోమవారం హరితహారం దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సర్పంచులు, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామపంచాయతీలలో, పాఠశాల ఆవరణలలో మొక్కలు నాటారు. కాటారం పోలీస్ స్టేషన్‌లో డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్క నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. కాటారం సిఐ రంజిత్ రావు, ఎస్సై శ్రీనివాస్, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ ఉపేంద్రయ్య, ఏపీవో వెంకన్న, గ్రామ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు

తాడిచెర్ల ఓసిపిలో హరితహారం

మల్హర్‌రావు :పరిశుభ్రత, పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో 15 వేల మొక్కలు నాటే లక్ష్యంగా సోమవారం హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారబించి మొదటిరోజు వెయ్యి మొక్కలు నాటారు. ఓసిపిలో నాటిన ప్రతి మొక్కకు సంరక్షణ చర్యలు చేపట్టి కాపాడుతామన్నారు. భూపాలపల్లి కెటిపిపి సిఈ సిద్దయ్య, ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, మైన్స్ సీనియర్ మేనేజర్ చెంద్రమొగిలి, మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, ఎంపిడిఓ నరసిం హమూర్తి, కెటిపిపి ఏఈ ముత్యాల రావు, ఏఎమ్మార్ పీఆర్ఓ మల్లేష్, ఉపాధి ఏపీఓ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమ వారం హరితోత్సవ కార్యక్రమాన్ని 17 గ్రామపంచాయతీ లాలో చేపట్టారు. సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్, నడిపెల్లి మధుసూదన్ రావు, పొట్ల నగేష్, ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి, మాదం మమత సుధాకర్, తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, అరుణ తిరుపతిరావు, రామంచ భద్రయ్య, మామిడి రవి, గండ్ర ఆగం రావు, కాలియా రజిత బాబు, ఎంపీటీసీలు శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు మానవ మనుగడకు జీవవైవి ధ్యానికి ఎంతో అవసరమని, వాటిని కాపాడడం మన బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఇన్‌చార్జి ఏపీవో రాజు, టిఏలు శ్రావణ్ కుమార్, నవ్య రాజశ్రీ, పంచాయతీ కార్యదర్శి విజేందర్. ముక్కెర హేమంత్ గౌడ్, నవీన్, అజయ్. శ్రీకాంత్. రాజు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు దూలం శ్రీదేవి, సారంగపాణి. శారద, శంకర్ పాల్గొన్నారు.

చిట్యాల : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. సోమవారం చిట్యాల మండలం లోని జూకల్, నైన్‌పాక గ్రామాలలో హరితోత్సవం దశాబ్ది ఉత్సవాలు వేడుకల్లో పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జెడ్పీటీసీ అన్నారు. గ్రీన్ కవర్ పెంచడంలో తెలంగాణ దేశంలోనే అగ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. ఎంపీడీవో రామయ్య సర్పంచులు పుట్టపాక మహేందర్, తొట్ల లక్ష్మి-ఐలయ్య ఎంపీటీసీలు జంబుల తిరుపతి, ఏపీఎం మంజుల,ఏపీఓ ఆలిం పాషా, పంచాయతీ కార్యదర్శులు, విష్ణువర్ధన్ దేవేందర్ రెడ్డి, సీసీ రమాదేవి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు-హరితోత్సవంలో మొక్కలు నాటి, గ్రామంలో తొమ్మిదో విడుత హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రకృతికే ప్రాణధారం హరితహారం, మన జీవనాధారం కాళేశ్వరం జల సాగరమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, నాయకులు అన్వర్ ఖాన్,చకినారపు తారా చందు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

















ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో బాగంగా కాళేశ్వరం గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంనిర్వహిచారు. పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో నే హరిత హరం ద్వారా హరిత విప్లవానికి శ్రీకారం చుట్టిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆరుట్ల పవన్ శర్మ, వార్డు సభ్యులు, అటవీ శాఖ సిబ్బంది, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మహాముత్తారం: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమ వారం పెగడపల్లిలో హరితోత్సవ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మొక్కలు నాటి ప్రారంభించారు. పెగడపల్లి ఎఫ్ఆర్ఓ జాడి స్వాతి, ఏపీవో ప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు. చరిత్రలో మొక్కలు నాటిన పేరు అశోకుడికి ఉందని, వర్తమానంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలనే లక్ష్యంతో హరితహారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వారు తెలిపారు. వార్డు సభ్యులు, గ్రామస్థులు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ములుగులో నూతనంగా నిర్మించిన వైకుంఠధామంలో జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, తహసిల్దార్ ఎం.నారాయణస్వామి, ఎంపీడీవో ఇక్బాల్, సర్పంచ్ బండారి నిర్మల హరినాథం, ఉప సర్పంచ్ వంగ సుమలత లతో కలిసి మొక్కలు నాటారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధి యూత్ కాంగ్రెస్ కమిటీనీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రెడ్డి అనిల్, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శివ కుమార్,ఉపాధ్యక్షులు గుంటి హనుమంత్, అభినవేని హరీష్, కార్యదర్శిగా రెడ్డి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా వేల్పుల రాజేందర్, కోశాధికారి గా తైనేని బిక్షపతి, అధికార ప్రతినిధిగా గుండ్ల లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా గుంటి స్వామి,రెడ్డి మధు,గుండ్ల రాకేష్,గుంటి రాకేష్,పొలం సమ్మయ్య,రాజు,గుంటి గోపాల్,భీమునిక రాజు, సోషల్ మీడియా విలేజ్ కోఆర్డినేటర్‌గా ముధురుకోళ్ల సాయిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో యువజన కాంగ్రెస్ ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రూప ఓంసింగ్ ,గ్రామ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, సమ్మెట రాజమౌళి, లచ్చయ్య, ప్రభాకర్, తిరుపతి, సుమన్, రామచంద్రు, గణేష్, రమేష్ తదితులు పాల్గొన్నారు.



కాళేశ్వరం ఆలయాన్ని సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ని సోమవారం శంగేరి శివగంగ పీఠాదిపతి పురుషోత్తమ బారతి మహాస్వామి దర్శించుకున్నారు. వారిని ప్రధాన రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వార్లకు అభిషేకం, పార్వతి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హరితోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు, కార్యనిర్వ హణ అదికారి ఎస్ మహేష్, సర్పంచ్ వేన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు శ్యామ్ సుందర్ దేవ్, బండి రాజయ్య కళికోట దేవేందర్ ఆరెల్లి సత్యనారాయణగౌడ్, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో పాడి గేదె మృతి

నవతెలంగాణ-కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో కరెంట్ షాక్ తో పాడి గేదె మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ధన్వాడ గ్రామానికి చెందిన ముత్యాల బాపు అనే రైతు కు చెందిన పాడి గేదె అదే గ్రామంలో మేతకు వెళ్లి వస్తుండగా, ఊరి శివారులో గల బావి వద్ద నీరు తాగడానికి వెళ్లగా విద్యుత్తు ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న ముత్యాల బాపు కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సుమారు అరవై వేల రూపాయల విలువ చేసే పాడి గేదె మృతి చెందడంతో పాల ఉత్పత్తిదారులు బాపు కుటుంబ పోషణ కష్టాల్లో చిక్కుకుంది. సంఘటన స్థలాన్ని విద్యుత్తు అధికారులు సందర్శించారు. పాడి పోషనతో జీవనం కొనసాగించే తమ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాపు కుటుంబీకులు కోరారు.

ప్రభుత్వం ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు ?

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ- ములుగు

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ప్రశ్నించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గమైనా సంతోషంగా ఉందా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిధులతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం బీఆర్ఎస్ జెండాలు పెట్టి ఉత్సవాలు



చేయడం ఎన్నికల ప్రచారంగా ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు, ఎక్కడికి పోయాయని అన్నారు. కేజీ టూ పీజీ, ఫీజు రీయింబర్స్ మెంట్ , నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాలు, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ హామీల విషయంలో తెలంగాణ సర్కార్ ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ధరణి పోర్టల్ కేవలం ధని కులకు, పెత్తందారులకు మాత్రమే ఉపయోగ పడుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేస్తాం అన్నారు. రాష్ట్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరించకుండా రైతు వారోత్సవాలు జరపడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ 53వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బర్త్ డే వేడుకలు నిర్వహించారు. కాగా, ఈ వేడుకలకు టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. రాహల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడోయాత్ర దేశ ప్రజలకు భరోసాగా నిలిచిందని అన్నారు. ఈ యాత్రతో ప్రజావ్యతిరేక బీజేపీ, బీఆర్ఎస్ పాలకుల్లో వణుకు మొదలైందని అన్నారు. నేడు ప్రజలు రాహుల్‌గాంధీవైపు చూస్తున్నారని, రాహుల్‌గాంధీతోనే ఈ దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్న నమ్మకంతో ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని జీఎస్సార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ప్రధాని మోడీ కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య అంతరాలు సష్టించి, ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో స్థాపించిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలందరూ విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, ముఖ్య నాయకులు అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, పిప్పాల రాజేందర్, ఉడుత మహేందర్, మోతె సహదేవ్, తోట రంజిత్, నగునూరి రజినీకాంత్, పొనగంటి శ్రీను, ఎర్రగడ్ల వెంకీ యాదవ్, మహేష్, బొతు రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

పెద్దాపూర్ గ్రామంలో...

ఇందిరాగాంధీ ,రాజీవ్ గాంధీ వారసుడు, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, మహిళా కమిటీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు స్వీట్ లతోపాటు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల రాజు, మహిళా కమిటీ అధ్యక్షురాలు మూల స్రవంతి రాజు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి సుకూర్, చెరుకు కుమారు ,గట్టు రమేష్, గట్టు మహేందర్, దెబ్బేట తిరుపతి, కత్తి తిరుపతి, ముక్కెర రాజు, తాళ్ళపెల్లి సురేష్ ,చెప్పాల రఘు, తుమ్మల సురేష్, ఈర్ల సతీష్, చిలువేరు రమేష్, గోదారి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో స్పోర్ట్స్ కోచింగ్ డిప్లొమోలో అడ్మిషన్లు

నవతెలంగాణ-హన్మకొండ

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్వాలియర్ నందు స్పోర్ట్స్ కోచింగ్ డిప్లమా కోర్స్ నందు 2023-24 విద్యా సంవత్సరానికి గాను జూన్- జూలై, 2023 నెలలో అడ్మిషన్ కొరకు హనుమకొండ జిల్లాకు చెందిన క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవచ్చును. కావున హనుమకొండ జిల్లాలో ఆసక్తి మరియు అర్హత కలిగిన క్రీడాకారులు లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్వాలియర్ లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ కోచింగ్ నందు డిప్లమా మరియు పి.జి. డిప్లమా కోర్సు చేయదగు అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు **www.lnipe.edu.in** ద్వారా దరఖాస్తు చేసుకోగలరని ఇతర వివరాలకు ఫోన్ నెం.0751-4000887 లో సంప్రదించగలరని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జి ,అశోక్ కుమార్ తెలిపారు.


ఉపాధి పనులు కల్పించడంలో రాష్ట్రంలో మండలం టాప్ : ఎంపీడీఓ

నవతెలంగాణ-కమలాపూర్

లంగాణ రాష్ట్రంలోనే ఉపాధిహామీ పథకంలో అత్యధికంగా కూలీలకు పని కల్పించడంలో కమలాపూర్ మండలం మొదటి స్థానంలో నిలిచిందని ఎంపీడీవో పల్లవి అన్నారు. సోమవారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలను నాటారు. అనంతరం ఈ సందర్భంగా ఎంపీడీవో పల్లవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీల లోని కూలీల సంఖ్యను పరిశీలించగా 6901 కూలీలతో మొదటి స్థానంలో కమలాపూర్ మండలం ఉండడం గొప్ప విషయం అని కొనియాడారు. 6901మంది కూలీలకు పనులు కల్పించి కమలాపూర్ మండలం ప్రత్యేక స్థానాన్ని సంతరించుకున్నట్లు తెలిపారు. డీఆర్‌డీవో ఆకవరం శ్రీనివాస్ కుమార్ ఆదేశాల మేరకు ఎక్కువమందికి ఉపాధి పనులు కల్పించినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించామని తెలిపారు. ఎంపీడీవో పల్లవి ప్రజాప్రతినిధులను, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులను, ఉపాధి హామీ సిబ్బందిని, కూలీలను అభినందించారు.

నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ స్కూల్స్

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్



నవతెలంగాణ-వరంగల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డీఈఓ వాసంతికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా పుట్టుకొస్తూ కనీసం ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యను వ్యాపారం చేయడం ముఖ్య ఉద్దేశంగా కొనసాగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వరంగల్ జిల్లాలో చాలా పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకుండా పాఠశాలలను నడుపుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు అంతేకాకుండా వారి ఇష్టానుసారంగా స్కూల్ ఫీజులు, బుక్స్ యూనిఫామ్స్ పేర్లతో తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.

ఒకపక్క ప్రభుత్వం ప్రవేట్ విద్యాసం స్థలు స్కూల్ పేరుతో పాఠ్య పుస్తకాలు అమ్మకాలు చేయొద్దని చెప్తున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కార్పొరేట్ ప్రవేట్ పాఠశాల లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా డీఈవో, ఎంఈఓ కార్యాలయాల ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వంచన గిరి సాయిరాం, జిల్లా సహాయకార్యదర్శి అక్షిత,అజయ్ తదితరులు పాల్గొన్నారు.


వినూత్న ఆలోచనల వేదిక ఇన్‌స్పైర్ అవార్డు మనక్

నవతెలంగాణ-వరంగల్

విద్యార్థుల్లో సజనాత్మక, వినూత్న ఆలోచనలకు వేదిక ఇన్స్ పైర్ అవార్డు మనక్ అని డీఈవో వరంగల్ డి.వాసంతి అన్నారు. 2023-24 సంవత్సరానికి ఇన్స్ పైర్ మనక్ కు ప్రతీ పాఠశాల నుంచి 5 నామినేషన్లు పంపించాలని సూచించారు. ఇన్స్ పైర్ అవార్డు స్కీమ్ ఈ మేనేజ్మెంట్ ద్వారా ఆన్లైన్ ఇన్స్ పైర్ అవార్డు నామినేషన్లు ఆగస్టు 31 లోపు నమోదు చేసుకోవాలన్నారు. ఇన్స్పైర్ మనక్ అవార్డుకింద నమోదు చేసుకున్న ప్రతీపాఠశాల **www.inspireawards-dst.gov.in** లింక్ ఉపయోగించి ఇ-మేనేజ్మెంట్ ఆఫ్ ఇన్స్పైర్ అవార్డు స్కీం వెబ్ పోర్టు ఆన్‌లైన్‌లో స్కూల్ ఆథారిటీ ద్వారా ప్రతి పాఠశాల నుంచి ఐదు ఉత్తమ ఆలోచనలు నామినేట్ చేయాలని వివరించారు. 6 నుంచి 10 వతరగతి విద్యార్థుల్లో సజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో సైన్స్, టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈప్రోగ్రాం నిర్వహిస్తోందని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ సంప్రదించాలని సూచించారు.

నిరుపేదలందరికి ఇంటి స్థలాలు కేటాయించాలి

సీఐటీయూ ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లను కార్మికులకు తక్షణమే కేటాయించాలని తెలంగాణ ప్రజా సంఘాల వేదిక రాష్ట్రవ్యాప్త 18 నుంచి 27 వరకు తలపెట్టిన బస్సు జాతను జయప్రదం చేయాలనిఈరోజు హనుమకొండ చౌరస్తాలోని వెంకటకష్ణ కాంప్లెక్స్ ముందు షాప్ షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ఈనెల 21న విచ్చేస్తున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని,పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిఐటియూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగ పాణి మాట్లాడుతూ వివిధషాపులలో పనిచేసే గుమస్తా కార్మికులు వేలాది మంది కార్మికులకు సొంతఇల్లు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చాలీ చాలని జీతాలతో కుటుంబం నడపలేక వచ్చిన జీతం ఇంటి అద్దెలకే సరిపోతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలైన వివిధ షాపులలో పనిచేసే అర్హులైన కార్మికులందరికీ డబుల్ బెడ్రూమ్స్ ఇండ్ల నిర్మాణం పథకం అమలు చేయాలని అదేవిధంగా ఇంటిస్థలం ఉన్నవారికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించాలని అదేవిధంగా కట్టిన డబుల్ బెడ్‌రూములను వెంటనే పేదలకు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో బస్సు యాత్రను నిర్వహించడం జరుగుతుంది ఈబస్సు యాత్రఈనెల 21న హనుమకొండ ప్రాంతానికి విచ్చేస్తున్న సందర్భంగా వివిధషాపు షాపింగ్ మాల్‌లో పనిచేసే కార్మికులందరూ బస్సు యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో షాప్‌షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు గండు సత్యం, తలకోళ్ల కుమార్, సిరిమల్లె ప్రేమ్ కుమార్, మెట్టపల్లి చిరంజీవి, గంద్రతి రజినీకాంత్, జే.రాజు,వి.సురేందర్, బాసని రమేష్, నరేష్ పాల్గొన్నారు.

నిరుపేదలకు వరంగా సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మట్టెవాడ

నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గం 12వ డివిజన్ కు చెందిన వనపర్తి మదుకర్ అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో సీఎం సహాయనిధి ద్వారారూ.2 లక్షల చెక్కును శివనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గాన్ని బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.అత్యవసర సమయాల్లో వైద్యం కోసం ప్రజలు లెటర్ ఆ క్రెడిట్, సీఎం సహాయనిదిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కావటి కవిత, రాజుయాదవ్, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

జేఈఈ అడ్వాన్స్‌లో గిరిజన విద్యార్థినీల ప్రతిభ

నవతెలంగాణ-సుబేదారి

జేఈఈ అడ్వాన్స్ 2023 లో వరంగల్ పెద్దమ్మ గడ్డ తెలంగాణ గిరిజన ప్రతిభ కళాశాల లో విద్యనభ్యసించిన విద్యార్థునీలు అద్భుత ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ నందమూరి పద్మిని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ప్రిన్సిపాల్ విద్యార్థునీల వివరాలు వివరిస్తూ డి.గౌతమి 61 మార్కులు 758 ర్యాంకు, ఎం.ఐశ్వర్య 61 మార్కులు 758వ ర్యాంకు, ఇ.నందిని 53 మార్కులు 1094 వ ర్యాంకు, ఇ.పింకీ 51 మార్కులు 1179 ర్యాంకు, బి.అంజలి 49 మార్కులు 1302వ ర్యాంకు, జై.వైష్ణవి 45 మార్కులు 1511 ర్యాంకు సాధించి ఐఐటీలో సీట్లు పొందడానికి అర్హత సాధించారు. వీరిని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ శాలువాలతో విద్యార్థులను సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ నందమూరి పద్మిని, కళాశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-రాయపర్తి

పదేళ్లుగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, సబ్బండ వర్గాల ప్రజలకు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని పెర్కవేడు, రాగన్నగూడెం, గణేష్ కుంట తండా, మహబూబ్ నగర్ గ్రామాల పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించగా మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహిళలు బతుకమ్మ కోలాట ఆటపాటలతో స్వాగతం పలికారు. మంత్రి కార్యకర్తలతో ఒక్కొక్కరిగా ఫోటోలు దిగారు. గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ జీవితాన్ని అందించడంలో రాయపర్తి మండల ప్రజలు ముఖ్యభూమిగా పోషించారని తెలిపారు. మొదట ఓటమే ఎదురైంది తరువాత 12 సంవత్సరాలు కష్టపడి ఎమ్మెల్యేను అయ్యానని గుర్తుకు చేశారు. అప్పటి నుంచి పెర్కవేడు, రాగన్నగూడెం, గణేష్ కుంట తండా, మహబూబ్ నగర్ గ్రామాల ప్రజలు తమ వెంటే ఉంటున్నారని అన్నారు. ప్రజల కోసం కష్టపడ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ డ్వాక్రా సంఘాలకు ఏర్పాటు చేసిన మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారని వివరించారు. కేసీఆర్ అపర భగీరథుడిలా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివద్ధి చేశారని అన్నారు. 40ఏళ్ల రాజకీయ జీవిత ప్రస్థానంలో మంచి పేరుకోసమే పనిచేస్తున్న అన్నారు. మీ దయన్నగా ఎల్లప్పుడు నీతి నిజాయితీగానే ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల అభిమానమే ఆత్మస్థైర్యం అన్నారు. ఇప్పటి వరకు సాధ్యమైనంత అభివద్ధి చేశా అన్ని ఒక్కసారి చేయడం భగవంతుని వల్ల కూడా కాదు ప్రణాళికా ప్రకారం పని చేస్తున్న అని చెప్పారు.

ప్రజల కోసమే పార్టీ మరీనా.. పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధే ముఖ్యం అన్నారు. కేసీఆర్ మంత్రి పదవి ఇస్తే వద్దని గ్రామాల అభివద్ధి కోసం 200 కోట్లు అడిగిన అని తెలిపారు. గ్రామాలు, సమాజం బాగుంటే చాలు భవిత్యత్ తరాలు బాగుపడుతాయి అన్నారు. నీళ్ల కోసం కాళీ బిందెలతో మహిళలు రోడ్లెక్కేవారని.. ఇప్పుడు అలాంటి ఘటనలు కనుమరుగయ్యాయని తెలిపారు. నీళ్ళ కోసం దెబ్బలు పడ్డ అయినప్పటికి బాధ లేదు ప్రజలకు నీళ్ల అందించాను అన్నారు. మైలారం రిజర్వాయర్ నిర్మించి దిగువన ఉన్న గ్రామాలకు పుష్కలంగా సాగునీరు అందేలా చేశానని తెలిపారు. ప్రతి ఒక్క అభివద్ధి పని కేసీఆర్ సహకారంతోనే చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల హయాంలో చేసింది శూన్యం అని ఎద్దేవా చేశారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వెంటే ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవాత్ నర్సింహా నాయక్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు కోఆర్డినేటర్ సురేందర్ రావు, సర్పంచులు చిన్నాల తారశ్రీ రాజబాబు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సుజాత, గాదె హేమలత రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు బండి అనూష రాజబాబు, రజిత వీరస్వామి, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండి నాయిమ్, నాయకులు కుల్ల వెంకన్న, రాజు, బొమ్మెర వీరన్న, బాషబోయిన సుధాకర్, మునావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి-సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు

అభివద్ధి సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళు అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాట్రపల్లి, బురాన్ పల్లి, సన్నూర్, వేంకటేశ్వర పల్లి, జయరాం తండా, బాలు నాయక్ తండా గ్రామాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని కిష్టపురం క్రాస్ విఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. పది సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు పట్టి పోయాలేదని చేసింది కేసీఆర్ వచ్చాకే అభివద్ధి జరిగిందని అన్నారు. రైతులకు సాగు నీళ్ల కోసం కేసులపాలైన అని గత విషయాన్ని గుర్తుకు చేశారు. నీళ్లు ఇచ్చిన మహాభావుడు కేసీఆర్ అని కొనియాడారు. గతంలోభూములకు విలువ చాలా తక్కువ ఉండేదని ఇప్పుడు నీళ్లు వచ్చేసరికి ఒక ఎకరం భూమికి పదివ వంతు రేట్లు పెరిగాయి అన్నారు. కేసీఆర్ దయవల్ల ఆస్తుల రేట్లు పెరిగాయి అని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో 5 గంటలు కరెంట్ మాత్రమే వస్తుందని తెలంగాణలో మాత్రం 24 గంటల కరెంట్ ఇస్తున్నాము అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గోదావరి జలాలను మిషన్ భగీరథ పథకంతో గడపగడపకు అందించారని వ్యాఖ్యానించారు.

గతంలో బోర్లు వేస్తే దుమ్ము లేసేదని ప్రస్తుతం కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో గ్రౌండ్ వాటర్ విపరీతంగా పెరిగింది అన్నారు. దేశంలో అధికంగా గ్రౌండ్ వాటర్ ఉన్న రాష్ట్రము తెలంగాణ అని తెలిపారు. ఉద్యమ కాలంలో కరెంట్ అడిగితే ఆంధ్ర నాయకులు హేళన చేశారు ఇప్పుడు నాణ్యమైన 24 కరెంట్ అందిస్తున్నాము అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు కండ్లు కనిపించడం లేదని చేసిన అభివద్ధిని చూసి కూడా ఉనుక దంపుడు మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ కట్టే రైతులకు ఎక్కువ లబ్ది చేశాము అన్నారు. కాంగ్రెస్ పాలించే చత్తీస్ గాడ్ రాష్ట్రంలో చేసింది శూన్యం అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాల్లో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడుతున్నారు అని వివరించారు. చేసే పనుల్లో కొన్ని ఆగినవని అవి సొంత భూమిలో ఇండ్ల కటిస్తా, పెన్షన్లు పూర్తి స్థాయిలో అందిస్తా అన్నారు.

సన్నూరు వెంకటేశ్వర దేవాలయాన్ని అభివద్ధి చేయడానికి ఎంతటి కష్టమైన భరిస్తా అన్నారు. ప్రజలు గ్రామ అవసరాలను తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచులు బోనగిరి ఎల్లయ్య, సూదులు దేవేందర్, నలమాస సారయ్య, జగన్ రవి పద్మ, ఎంపీటీసీలు గోవింద్ నాయక్, సంధ్య సోమనాథం, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు సతీష్, గబ్బేట బాబు, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో ఎమ్మెల్యే నరేందర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

జర్నలిస్ట్ యూనియన్ సంఘాలు



నవతెలంగాణ-హన్మకొండ

సీనియర్ జర్నలిస్ట్ ఆర్‌టివి ప్రతినిధి గుంటి విద్యాసాగర్ సెల్‌ఫోన్‌ను ధ్వంసం చేసి దాదాపు గంటసేపు నిర్బంధించి బెదిరింపులకు పాల్పడ్డ వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ 24గంటల్లోగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లాలోని అన్నిజర్నలిస్ట్ యూనియన్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జిల్లాలోని అన్ని యూనియన్ల బాధ్యులతో గుంటి విద్యాసాగర్ ఘటనపై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వ్యవహరించిన తీరుపై క్షుణ్ణంగా చర్చించారు. ఇటీవల జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై అన్ని యూనియన్‌ల నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా జర్నలిస్ట్ యూనియన్ సంఘాలన్నీ ఏకతాటిపై నడవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రధానంగా అందరి అభిప్రాయం ప్రకారం వరంగల్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ 24 గంటల్లోగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వేదికగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గత రెండు రోజులుగా తూర్పు నియోజకవర్గ పరిధిలో జరిగిన జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండించిన యూనియన్ నాయకులు విషయాన్ని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరూరి రమేష్‌లకు నివేదించి చొరవ తీసుకోవాలని కోరాలని నిర్ణయించారు.24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకపోతే అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణ రూపొందించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, టియుడబ్ల్యూజే (ఐ జే యు)రాష్ట్ర కార్యదర్శి మధు, టియుడబ్ల్యూజే (143) రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్, టియుడబ్ల్యూజె హనుమకొండ జిల్లా అధ్యక్షులు సుధాకర్, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు గౌడ్, టీఏజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, యూనియన్ నాయకులు ఆర్ వి.ప్రసాద్, గడ్డం కేశవమూర్తి, అంజన్‌రావు, రజినీకాంత్ పొడిశెట్టి విష్ణు, బుచ్చిరెడ్డి, గడ్డం రాజిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎం) నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో వరంగల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా నాయకుడు అక్కేనపల్లి యాదగిరి అధ్యక్షతన సోమవా రం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి సింగారపు బాబు మాట్లా డుతూ వరంగల్ మండల పరిధిలో గత పది రోజుల నుండి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించామన్నారు. సర్వేలో వచ్చినసమస్యలను వెంటనే పరిష్కరించా లన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు పూర్తైన ప్రజా సమస్యలు పరిష్కా రం చేయ డంలో జాప్యం చేస్తున్నారని, తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

కొంత మందికి పింఛన్లు,కొత్త రేషన్ కార్డులు, దళితబంధు అందరికీ ఇవ్వడం లేదనీ అ న్నారు. ముఖ్యంగా నగరంలో పేదలు ఏర్పాటు చేసుకు న్న గుడిసె వా సులకి పట్టాలు ఇవ్వలేదన్నారు. ఇండ్లు నిర్మాణం చేసుకోవడానికి రూ.5.50 లక్ష లు రాష్ట్ర ప్రభుత్వ నుండి ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు ఇ వ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అనంతరం ఆవాస్ జిల్లా గౌరవ అ ధ్యక్షులు ఎండి.బషీర్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో అనేక దళితవాడలు ఉన్నప్పటికీ అభివద్ధి చేయడంలో ప్ర భుత్వాలు చిన్నచూపు చూస్తున్నదని, తక్షణమే దళితుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, దళితులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, దళిత బంధు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. మహిళా సంఘం నాయకురాలు విజయ మాట్లాడుతూ ఈ నగరంలో చాలా మంది ఒంటరి మహిళలకు పింఛన్లు రావడం లేదని అన్నారు.వితంతు మహిళలకు వద్ధులకు వికలాంగులకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికనాయకులు రమేష్, జన్ను సురేష్, సుమన్, రవిరాకుల ప్రసంగి, కంది రవి, కళావతి, షమీం, సంగం శీను,చిలు వేరు సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

సమీకృత మార్కెట్ నిర్మాణ పనులలో వేగం పెంచాలి

జీడబ్ల్యుఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

సమీకత మార్కెట్ నిర్మాణ పనులలో వేగం పెంచాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. హన్మకొండలో నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను కమిషనర్ సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించడం జరుగుతుందని, ఇప్పటివరకు 70శాతం నిర్మాణ పనులు పూర్తికావడం జరిగిందని, మిగతా పనులు పూర్తి చేయడానికి సుమారు రూ.4 కోట్లు అవసరం అని, ఆర్థిక పరమైన అవసరాల కోసం గతంలోనే ఫైల్‌ను ప్రభుత్వానికి నివేదించిన నేపథ్యంలో మరోసారి ఫైల్‌ను పంపించాలని అధి కారులను ఆదేశించారు.అనంతరం 12 మోరీల జంక్షన్ వద్దనాలాను పరిశీలించారు. ఈ సందర్భం గా కమీషన ర్ మాట్లాడుతూ బొందివాగు, కరీమాబాద్ ప్రాంతాల నుండి ప్రవాహం వస్తున్నందున ఇక్కడ ఏర్పడ్డ డిసిల్టింగును వెంటనే తొలగించాలని అధికారుల ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ కష్ణా రావు, ఈఈ రాజయ్య, డీఈ లు సంతోష్ బాబు, రవికుమార్, ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర ను జయప్రదం చేయండి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్ర ప్రజా సంఘాల బస్సు యాత్రను జయప్రదం చేయాలని కెవిపియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజా సంఘాలసంఘాల ఐక్య వేదిక నాయకులు మంద సంపత్ అన్నారు. సోమవారం 31 డివిజన్ మహాత్మా జ్యోతిరావు పూలేనగర్ జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బస్సు యాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ బస్సుయాత్ర 21న హన్మకొండ జిల్లా వస్తున్నందున ఆ రోజు బహిరంగసభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే అర్హులైన పేదలకు ఇండ్లు కట్టిస్తామని ఎన్నికల హామిగా చెప్పి అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు మాట తప్పాయన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇప్పటికి నిరుపేదలు నీడకోసం పోరాటాలు చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం అన్నారు. ఈ ప్రభుత్వాలు రియల్ ఎస్టేట్ దారులకు కొమ్ముకాస్తూ వేల ఎకరాల భూమిని వారికి కట్టబెడుతుందన్నారు. కాబట్టి ఈ పోరాటాల ద్వారానే మనం స్థలాలను కాపాడుకోగలమని హన్మకొండ లో జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలనాయకులు, అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్,సాంబరాజు శ్వేతా, తుపాకుల సుధాకర్, చిలుక జంపన్న, సంపత్, రమేష్, విజయ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బినామీ పేర్లతో కూలీల డబ్బుల చెల్లింపు

విచారణకు ఆదేశించిన డిఆర్‌డిఓ ఏపీడి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఓపెన్ వెల్ పూడికతీత పనులకు పనులు చేయని బినామీ కూలీల పేర్లతో రూ.13,552 కూలీల డబ్బులు చెల్లింపులు అయ్యాయి. ఈ విషయాన్ని సామాజిక తనిఖీ బంద సభ్యులు వెలికి తీశారు. కాట్రపల్లి గ్రామ సభలో ఈ విషయంపై చర్చ జరగగా సంగాల రజిత, బలిజే మమత, శ్రీనివాస్, ఆర్కుటి రమేష్, మమత తాము బావిలో పూడికతీత పని చేయలేదని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. ఈ విషయాన్ని సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రజావేదికలో సామాజిక తనిఖీ సభ్యులు వెల్లడించారు. ఆధారాలను కూడా సమావేశంలో పాల్గొన్న డిఆర్డిఓ ఏపీడి ఎన్.రవి దష్టికి తీసుకెళ్లారు. దీనిపై అధికారులు చర్చించి చివరకు ఎంపీడీవోతో మరల విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఇదే విషయమై ఎస్ఆర్పి సురేందర్ బాబు అధికారులతో వాదించారు. సామాజిక తనిఖీ సభ్యులు అన్ని కోణాల్లో విచారించి సాక్షాలతో సహా అధికారులకు సమర్పించగా, మాస్టర్లపై సంతకాలు చేసిన అధికారికి జరిమానా విధించకుండా, మరల దీనిపై విచారణకు ఆదేశించడం ఏమిటని పలువురు అసంతప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్ ముందు ధర్నా



నవతెలంగాణ-నర్సంపేట

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వాసం రాంమూర్తికి వినతి పత్రం అందజేశారు. ధర్నా ఉద్దేశించి కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏఒక్కరికి ఇచ్చింది లేదన్నారు. వేలాది మంది పేదలు ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇక్కట్ల పాలౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తామని శంకుస్థాపన చేసి యేండ్లు గడిచినా మొదలెట్టలేదని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడనున్న జిల్లా ఆసుపత్రిని ఇదే స్థలంలో నిర్మాణం చేయడంపై స్వాగతిస్తున్నామని మిగతా మిగిలిన భూమిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు ఇవ్వాలన్నారు.

ఇండ్ల స్థలాలు లేక వేలాది మంది పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని పోలీసులు, రెవిన్యూ అధికారులు అక్కడి నుంచి వెళ్లగొట్టేందుకు పూనుకోవడం సరైందికాదన్నారు. పేదలకు పట్టాలిచ్చి వారికి ఇంటికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. కనీస వసతులు కల్పించాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను, ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి ఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు, గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, బేంబెలి మాలహల్ రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే. అన్వర్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, జగన్నాథం కార్తీక్ ,ఉదయగిరి నాగమణి, ఉదయగిరి నాగమణి తాళ్లపెల్లి ప్రవళిక, కలకోట అనిల్, రుద్రారపు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
మంగళవారం 20 జూన్ 2023
4

మన ఊరు-మన బడిపై ఎంపీపీ సమీక్ష



నవతెలంగాణ-పెద్దవంగర

మృగశిర కార్తె రైతులకు బలమైన నమ్మకం



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత పాలకుల నిర్లక్ష్యం వల్లే రాష్ట్రం అధోగతి

భవిష్యత్ తరాల కోసం చెట్లను పెంచాలి - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



లక్ష్మయ్య ఆశయ సాధన కోసం ముందుకు సాగుదాం : సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

బీసీ రుణాల దరఖాస్తు గడువు పెంచాలి : గునిగంటి మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు

దరఖాస్తు తేదీని పొడిగించాలని వినతి



నవతెలంగాణ-గార్ల

ఘనంగా హరితహారం కార్యక్రమం



నవతెలంగాణ-బయ్యారం

అనుమతి లేని పాఠశాలలను రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆందోళన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



హరితహారం కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర



వార్డు సభ్యుని కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



ఎంపీడీవో హత్యలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని ఏ-1గా చేర్చాలి : కొమ్మూరి ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎస్ఐ, సీఐల పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

సీపీ రంగనాథ్‌కు తీన్మార్ మల్లన్న, జనగామ జిల్లా కమిటీ పక్షాన లేఖ

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఎంపీడీవో హత్యను సమగ్రంగా దర్యాప్తు చేయాలి : ఎమ్మార్పీఎస్

ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని నిలదీసిన కూతురు



నవతెలంగాణ-జనగామ

భూమి కోల్పోయిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్



నవతెలంగాణ-జనగామ

మూలమర్రితండా జీపీకి తాళం

న్యాయం చేయాలని నిరసన



నవతెలంగాణ-నరసింహులపేట

హామీలు మరచిన ఎమ్మెల్యేకు ఓటమి తప్పదు

పాదయాత్రలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి



నవతెలంగాణ-గార్ల

ఆధ్యాత్మిక వేడుకలకు సీపీకి ఆహ్వానం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటలు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని కొండెలపల్లి గ్రామానికి చెందిన రైతులు వర్షాలు సమద్ధిగా పడాలని కప్పతల్లి ఆట ఆడి గ్రామ దేవతకు పూజలు నిర్వహించారు. జూన్ నెల పూర్తికావస్తున్నప్పటికీ వర్షాలు కురవకపోవడంతో రైతుల ఆశలు మీరు కారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు పొడి దిక్కులో విత్తనాలు పెట్టి కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ఆట ఆడి పూజలు నిర్వహించారు.

న్యూట్రీషన్ కిట్‌ను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు అందజేస్తున్న కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు న్యూట్రిషన్ కిట్లలోఉన్న న్యూట్రిషన్ పౌడర్స్, నెయ్యి, తిను బండారాలు, మాత్రలు గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. డాక్టర్ చైతన్య, సూపర్వైజర్ నర్మద, ఆశలు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హరితహారంతో పుడమి తల్లికి పచ్చని హారం



నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు పుడమి తల్లికి పచ్చని హారంలా రూపాతరం చెందయని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని మైలారం రిజర్వాయర్ సమీపంలోని సంపద వనంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి సామూహికంగా మొక్కలునాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదటగా తీసుకున్న పథకం హరితహారం అని తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన ప్రకతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు ప్రజలు స్పందించి అధిక మొత్తంలో మొక్కలు నాటినట్లు తెలిపారు. 2015-2021 మధ్య రాష్ట్రంలో అడవి 6.85 శాతం పెరిగింది అన్నారు. ఇది 3 లక్షల 36 వేల ఎకరాలకు సమానం అని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 7.70 శాతం పెరిగిందని చెప్పారు. ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273 కోట్ల 33 లక్షల మొక్కలు నాటినట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల 864 నర్సరీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది అన్నారు. హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10 వేల 822 కోట్ల రూపాయలు ప్రభుత్వం వినియోగించింది అన్నారు. 19 వేల 472 పల్లె ప్రకతి వనాలు, 2 వేల 11 బహత్ ప్రకతి వనాల ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 1 లక్ష 691 కిలో మీటర్ల మేర ఎవెన్యూ ప్లానిటేషన్ నిర్వహించినట్లు వివరించారు. వరంగల్ జిల్లాలో 2015 నుండి 2022 వరకు జరిగిన హరితహర కార్యక్రమం ద్వారా 2 కోట్ల 79 లక్షల 96 వేల మొక్కలు లక్ష్యం కాగా 2 కోట్ల 11 లక్షల 55 వేలు మొక్కలు నాటడం జరిగింది అన్నా రు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వరంగల్ జిల్లాలో వివిధ శాఖల ద్వారా 88వేల 860 మొక్కలు నాటడం జరుగుతుందని పేర్కొన్నారు. 2023వ సంవత్సరం వరంగల్ జిల్లా వ్యాప్తంగా 25 లక్షల 95 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము అని తెలిపారు.

మొక్కలు నాటి పరిరక్షించడం అందరి బాధ్యత : కలెక్టర్

మొక్కలు నాటి పరిరక్షించడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవాని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషకారం అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో సాధించిన హరితహారం ప్రగతిని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. హరితహారం అనేది మన కళ్ళ ముందు కనిపిస్తుందని ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో, మెయిన్ రోడ్డు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలి అన్నారు. ప్రకతి శోభ, ఆహ్లాదకరమైన వాతావరణం మనం చూడవచ్చునని చెప్పారు. ప్రతి గ్రామపంచాయతీలో ఉన్న నర్సరీలు, పల్లె ప్రకతి వనాలు, బహత్ పట్టణ ప్రకతి వనాలు పెంచుకోవడం జరిగిందని చెప్పారు. హరిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ దశాబ్ది సంపద వనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో గత తొమ్మిది సంవత్సరాల కాలంలో హరితహారంలో భాగంగా 2 కోట్ల 10లక్షల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. 25 లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటికే నర్సరీలలో 30 లక్షల మొక్కలు హరితహారంలో భాగంగా నాటేందుకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి సంపత్‌రావు, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, ఎంపిఓ తుల రాంమ్మోహన్, ఏపీఓ కుమార్, సర్పంచ్ సుమతి యాదవ రెడ్డి, ఎంపీటీసీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో హరితోత్సవం

హనుమకొండ : సోమవారం తెలంగాణ హరితోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీపీ ఏవి.రంగనాథ్ మొక్కలను నాటి హరితోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం డీసీపీలు, అదనపు డీసీపీలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేవలం మొక్కలు నాటడంతో మన బాధ్యత తీరిపోదని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనపై వుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు మురళీధర్, కరుణాకర్, పుష్పా, అదనపు డీసీపీ లు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీ లు నాగయ్య, సురేందర్, ఆర్. ఐ లు నగేష్, భాస్కర్, చంద్రశేఖర్ తో ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు చెట్లే ఆధారం : ఎమ్మెల్యే రాజయ్య

ధర్మసాగర్ : మానవ మనుగడకు చెట్లే ఆధారమని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ధర్మసాగర్ దేవుని రోడ్డులో తెలంగాణ రాష్ట్ర అవతరణత దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిం చిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం ఎంపీడీవో జోహార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని సంపద వనాలులో మొక్కలు నాటారు.అనంతరం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అయిన తొలి నాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రాధాన్యత పథకాలలో తెలంగాణకు హరితహారం పథకం ఒకటన్నారు.రాబోయే తరాలకు ఆస్తులను పంచడం కన్నా, స్వచ్ఛమైన గాలిని నివాసయోగ్యమైన ప్రకతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పంతో సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రంలో 240 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగడం జరిగిందని తెలిపారు.

మొక్కలు విరివిగా నాటడంతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగి, పర్యావరణ సమతుల్యత కాపాడబడి, సకాలంలో వర్షాలు కురవడం జరుగుతుందన్నారు. ఏడూ విడుతల హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మొక్కలు నాటి సంరక్షించడంతో రాష్ట్రంలో 7.7 శాతం గ్రీన్ కవర్ పెరిగింది అని గుర్తు చేశారు.



5 ఎకరాలు అంతకంటే ఎక్కువ ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్న చోట బహత్ పల్లెప్రకృతి వనాలనుఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 240 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటిదాకా రాష్ట్రవ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14864 నర్సరీల ఏర్పాటుచేసి ఆయా నర్సరీలలో ఆయా గ్రామాలకు అవసరమైన మొక్కలను పెంచడం జరుగుతుందన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం మొక్కల నిర్వహణ కోసం 10822 కోట్ల రూపా యలు ఖర్చు చేయడం జరిగినదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 19472 పల్లె ప్రకతి వనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవలో సంపద వనాలు అనే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగినదని ఒక్కో సంపద వనంలో 2000 వరకు వివిధ రకాల మొక్కలు నాటి పెంచడం జరుగుతుందని తెలిపారు. అందులో కలపా మొక్కలు, పండ్లమొక్కలు, పూల మొక్కలు నాటడం ద్వారా అవి పెరిగి పెద్దవైన తర్వాత సంపద సష్టించబడి ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఈ సంపద వనాల ద్వారా సంపద సష్టించబడి ఆయా గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, పెనుమాముల వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, ఎంపీటీసీ బొడ్డు శోభ సోమయ్య,ఆర్ రాజుయాదవ్, సర్పంచులు మునిగెల రాజు, కర్ర సోమిరెడ్డి,ఉప సర్పంచ్ బొడ్డు అరుణ రవీందర్ తాసిల్దార్ మర్కాల రజిని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్, బాలికల హెచ్‌ఎం సుమాదేవి, నాయకులు బొడ్డు ప్రభుదాస్,చాడ కుమార్, రాజారపు సుమన్, అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : తెలంగాణ పచ్చలహారం ప్రజలు మెచ్చిన హరితహారంమొక్కలు నాటండి ...పర్యావరణాన్ని కాపాడండి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాకతీయ వన విహార్లు హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆకుప చ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా సీఎం శ్రీ కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం ప్రపంచంలోనేఅతిపెద్దమూడో మానవ ప్రయత్నం, తెలంగా ణ 'హరితహారం' నేడు దేశానికి ఒక రోల్ మాడల్ అని ఎమ్మెల్యే సతీష్ కుమార్ కొనియాడారు. పర్యావరణ హితానికే తెలంగాణకు హరిత హారం కార్యక్రమమని అన్నారు. సిఎం కెసిఆర్ రూపొందించిన ఈ పథకం దేశంలో మరెక్కడా లేదన్నారు. అడవుల్లో ఉండే కోతులు తిరిగి పోవడానికి, కానరాకుండా పోతున్న వానలు వాపస్ రావడానికే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. అత్యంత పకడ్బందీగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అంతా భాగస్వాములమై విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

అనంతరం అక్కడకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి మీద పెరుగుతున్న జనాభా, ఉన్న సహజవనరుల వినియోగం వల్ల తావావరణ సమతౌల్యం దెబ్బతిన్నదన్నారు. అడవుల్లో ఉండాల్సిన జంతువులు అంతరించిపోయి జీవ వైవిధ్యం దెబ్బతినే దుస్థితి వచ్చిందన్నారు. వానలు సకాలంలో పడకపోవడంతో పాటు పర్యావరణానికి ముప్పు ఏర్పడుతున్నదన్నారు. వీటన్నింటి నుంచి మనల్ని కాపాడే అడవులు అంతరించిపోవడం మన స్వయంకృతాపరాధమన్నారు. అందుకే సీఎం కెసిఆర్ చేపట్టిన హరిత హారం అద్భుత కార్యక్రమని ప్రజలు అంతా కలిసికట్టుగా ఈ కార్యక్రమంలో భాగస్వాములం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగడ నాగేష్ సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు ఎంపిటిసిల దూరం అధ్యక్షుడు కడారి రాజు స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి. ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ శార్వాకర్, సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సైలు జక్కుల పరమేష్, మహేందర్, వెంకటేశ్వర్లు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ ప్రోడక్టను అందించారు.

పోలీస్ స్టేషన్లో హరితహారం మొక్కలు నాటిన ఐపీఎస్ అధికారి

హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ శ్యాంక్వర్ మొక్కలు నాటాడు. ఈ కార్యక్రమంలో సిఐ ఎ.ప్రవీణ్‌కుమార్,ఎస్సైలు జక్కుల పరమేష్, ముల్కనూర్ ఎస్సై మహేందర్, వంగర ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, కుమారస్వామి, సిబ్బంది వెంకన్న, పండరి ,సురేందర్, తదితరులు ఉన్నారు.

ఐనవోలు : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ప్రాథమిక పాఠశాల ఉడతగూడెం నందు ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, సీనియర్ ఉపాధ్యాయురాలు ప్రతి కంఠం ఉమాదేవి, విద్యార్థినీ విద్యార్థులు మొక్కలు నాటి హరితోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లింగారావు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని మొక్కల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఒక్కొక్కరు ఒక మొక్కను దత్తత తీసుకొని వాటి పెరుగుదలకు కషి చేయాలని కోరారు.

నల్లబెల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని గ్రామ గ్రామాన హరితహార దినోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలో మొక్కలు నాటి ఉత్సవాలను నిర్వహించారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో నిర్వహించిన హరితహారం దినోత్సవంలో ఎంపీడీవో విజయ్ కుమార్ పాల్గొని తెలంగాణకు హరితహారం నవవసంతాల హరితోత్సవం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటనారాయణ రుద్రగూడెం సర్పంచ్ మల్లాడి కవిత, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. లేంకాలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సర్పంచ్ మేకల లక్ష్మి, ఉప



సర్పంచ్ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ మొక్కలు నాటి హరితహారం దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత హారం కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం దేశంలోని బహత్తర పథకం అని ఈ కార్యక్రమంలో మొక్కలను నాటడం వల్ల వాతావరణంను కాపాడుకోవచ్చు అని అలాగే హరితహారంలో మొక్కలను సంరక్షించడం కోసం గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్లను తెలంగాణ ప్రభుత్వం అందించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య, సర్పంచులు ఊర రవీందర్రావు, సాంబశివరెడ్డి, పాలకుర్తి సదానందం, బొట్ల సంధ్య రవి, గూడెం కష్ణమూర్తి, రావుల సరిత రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ అప్పం చేరాలు, ఏపీఎం రమాదేవి, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ లు రాములు,అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

హరితహారం దేశానికి రోల్ మోడల్ : ఎమ్మెల్యే పెద్ది

ఖానాపురం : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం దేశానికి నేడు రోల్ మోడల్ గా మారిందని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని పాఖాల అభయారణ్యంలో అటవీ శాఖ వారు సోమవారం నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. హరితహారం కార్యక్రమం మానవ మనుగడకు రక్షణ నిచ్చే గొప్ప కార్యక్రము అని ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. పచ్చదనాన్ని పెంచుటకు హరితహారం కార్యక్రమం దేశంలోనే మూడో పెద్ద మానవ ప్రభుత్వమని అన్నారు. తత్ఫలితమే గతంలో కంటే 7శాతం పచ్చద నం పెరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామాలలో నిర్వహించే హరితహారంలో ప్రతిఇంటికి అందించే మొక్కల్లో ఎక్కువ శాతం పండ్ల మొక్క లతో పాటు ఆరోగ్యకరమైన మెడిసినల్ ప్లాంట్స్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పల్లెలలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వానలు, అవెన్యూ ప్లాంటేషన్స్ పెంపొందిస్తామని అన్నారు.చెట్టు లేనిదే ప్రాణికోటి లేదనే విషయాన్ని గుర్తించి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచాలని కోరారు.

పోడు భూముల పట్టాల ప్రక్రియ చివరి దశకు చేరిందని, నియోజకవర్గంలో మొత్తం 7,350 ఎకరాల పోడు భూమికి గాను 3,271మంది రైతులకు త్వరలో పట్టాలు అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, జిల్లా అటవీ శాఖ అధికారి నాగభూషణం, ఆర్డీవో శ్రీనివాస్, ఏసిపి సంపత్ రావు,ఎంపీపీలు వేములపల్లి ప్రకాశరావు, జడ్పీటీసీ బత్తిని స్వప్న శ్రీనివాస్, వైసీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో సుమనవాని, సర్పంచులు గొర్రె కవిత రవి, బాదావత్ హట్య, కుంచారపు వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

శాయంపేట : మొక్కలతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం హరిత దినోత్సవ వేడుకలలో సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీ శాతం తగ్గిపోతుండడంతో సీఎం కేసీఆర్ పచ్చని తెలంగాణ లక్ష్యంగా హరితహారం కార్యక్రమం ద్వారా లక్షలాది మొక్కలు నాటిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకతి వనాలు, గ్రామనర్సరీలు ఏర్పాటుచేసి, అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటించడమే కాక, హరితహారం కార్యక్రమం పేరుతో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలలో మొక్కలను నాటిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామాల సర్పంచులు హరిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలంతా సీఎం కేసీఆర్‌కి రుణపడి ఉండాలి : డాక్టర్ రాజయ్య

వేలేరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర అవతరన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవాన్ని ఎంఎల్ఏ డాక్టర్ టి రాజయ్య అట్టహాసంగా ప్రారంభించారు. మండలంలోని లోక్యాతండా, గొల్లకిష్టంపల్లె, వేలేరు, శాలపల్లి, మద్దెలగూడెం, పీచర గ్రామాలలో హరితోత్సవాన్ని ఎంఎల్ఏ డాక్టర్ టి రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రగతి నివేదన యాత్రలో భాగంగా ఆయా గ్రామాలను క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రజలు సమస్యను అడిగి తెలుసుకున్నారు. కార్యదర్శులు ప్రగతి నివేదికను, ప్రభుత్వం చేసిన అభివద్ధి పనులను ప్రజలకు వివరించారు.వేలేరు మండలానికి 104 కోట్ల రూపాయలతో పలు అభివద్ధి పనులను ఎంఎల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించిన విషయం విధితమే అని అన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తారని, బీసిల్లోని 15 కులాలకు ఒక లక్ష రూపాయల గ్రాంటు ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జడ్పిటిసి చాడ సరిత, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాయిత మాధవ రెడ్డి, వైస్ ఎంపిపి అంగోత్ సంపత్, సర్పంచులు మురావత్ అనురాధ, సందెల పరమేశ్వరి, మోహన్, రవీందర్, అంజమ్మ ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న,ఎంపీఓ విమల, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల బారాస అధ్యక్షులు మరిజె నరసింగరావు, గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

















మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి



నవతెలంగాణ-వేలేరు

ప్రతి ఒక్కమహిళకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పీచర గ్రామంలో మహిళల సమక్షంలో జరిగిన సఖీ అవగాహన కార్యక్రమంలో సిసి నిత్యానందం అన్నారు. ఈ కార్యక్రమంలో సఖీ సేవలు తెలుపుటకు లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ హరిత సఖి సెంటర్ ముఖ్య ఉద్దేశాలను వివరించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖీ వన్ స్టాప్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న ఐదు రకాల సేవలను గురించి వివరిస్తూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం, న్యాయ సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి ఈ విధంగా రకాల సేవలను గురించి తెలిపారు.

గృహహింస వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపులు ఉన్నట్లయితే సఖీ వన్ స్టాప్ సెంటర్ నెంబర్ 08702452112 కాల్ చేయడం ద్వారా తక్షణ రక్షణ సహాయం కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సఖి సెంటర్ భాద్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులోనే రోడ్డు ప్రమాదాలు

పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు



నవతెలంగాణ-శాయంపేట

మద్యం మత్తులోనే తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవిస్తుందని పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మాందారిపేట గ్రామంలో సోమవారం పోలీస్ కళాజాగృతి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సిఐ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు పెరిగిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపద సమయంలో డయల్ 100 వినియోగించుకోవాలని, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించడమే కాక, నేరస్తులను త్వరితగతిన పట్టుకుంటున్నామని తెలిపారు. గుట్కా, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. మూఢనమ్మకాలు, ఫోర్జీ అంశాలపై పాటల ద్వారా సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు కళాబృంద సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ మౌనిక రవికిరణ్, ఉపసర్పంచ్ కుక్కల బిక్షపతి, ఎంపిటిసి గొట్టిముక్కల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, జాగతి కళాబందం ఇన్చార్జి నాగమణి, కళాకారులు విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్ రాజ్, చిరంజీవి పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని మంగళారపేట గ్రామం నేషనల్ హైవే 365 రోడ్డు నుండి భద్రతండ గ్రామపంచాయతీ వయా మార్నాగిపోడు తండా వరకు 3 కిలోమీటర్ల బీటురోడ్డు పనులను ఎంపీపీ వేములపెల్లి ప్రకాష్‌రావు సోమవారం ప్రారంభించారు. ఐటీడీఏ నిధుల ద్వారా రూ.2.30 కోట్లతో బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ట్లు ఎంపీపీ తెలిపారు. నూతన బీటీ రోడ్డు పనుల నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డికి గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రతండ సర్పంచ్ గూగుల్ పద్మ అశోక్, వేప చెట్టు తండా సర్పంచ్ భూక్య పద్మా వెంకన్న, పంచాయతీ సెక్రెటరీ శ్యామల,వార్డ్ మెంబర్లు వాంకుడోత్ రాజు, తేజావత్ యాకూబ్, భద్రతండ గ్రామపంచాయతీ బి ఆర్ఎస్ అధ్యక్షులు తేజావత్ భద్రనాయక్, మాజీ జెడ్పిటిసి గుగులోత్ బాలునాయక్, మూడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రారంభమైన శాకంబరి ఉత్సవాలు



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహొత్సవములు మహా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను ప్రభుత్వ చీఫ్ వచ్చిన ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్, మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, అమ్మవారి సన్నిధిలో జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభోత్సవం చేశారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి శేషు భారతి ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం అమ్మవారికి పూజలు చేసిన అనంతరం ప్రసాదం శేష వస్త్రాలతో పాటు మహా ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమానికి కొమురవెల్లి ఆస్థాన వేదపండితులు వేలేటి సిద్ధరామశర్మ ద్వివేది, ఆలయ సామవేద పండి తులు ప్రదీప్ కుమార్‌శర్మ, ముఖ్యఅర్చకులు పార్నంది నర్సింహశర్మ , చెప్పెల వెంకట నాగరాజ శర్మ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీ పరీక్షకలో26వ ర్యాంకు సాధించిన విద్యార్థి

నవతెలంగాణ-గూడూరు



ఐఐటి జేఈఈ అడ్వాన్సుడ్‌లో ఆల్ ఇండియా ఎస్టి కేటగిరి 26వ ర్యాంకు నూ గూడూరు మండలలోని సీతానగరం గ్రామపంచాయతీ ఆదివారం పేట తండాకు చెందిన జాటోతు శశివర్ధన్ ర్యాంక్ సాధించాడు. తండ్రి మృతి చెందగా తల్లి జాటోతు సుగుణ వ్యవసాయం చేస్తూ కుమారుడిని చదివించింది. 26 వ ర్యాంకు సాధించడం పట్ల సంతోషం వ్యక్తంచేసింది. ర్యాంకు సాధించిన శశివర్ధన్‌కు ఒక్కరు మారినచాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఒకరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఎస్టి కేటగిరిలో జాటోత్ శశివర్ధన్ 26వ ర్యాంకు, ఏపూరు గ్రామానికి చెందిన ధారావత్ శివాజీకి 438వ ర్యాంకు సాధించడం గర్వంగా ఉందని వీరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ప్రేరణ పొందుతారని భవిష్యత్తులో మా నుండి సహాయ సహకారాలు అందిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో భానోతు లక్ష్మణ్, నునావతు వీరన్న, జాటోత్ వివేకానంద్ కుమార్, ప్రశాంత్, తరుణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
మంగళవారం 20 జూన్ 2023
6

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాలలో కలియ తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వపు ఉపాధ్యాయులు పాల్గొనగా, విద్యార్థులు జ్యోతి, రజిత, వేల్పుల గట్టయ్య సతీష్, రాజేంద్ర ప్రసాద్, రాజు, ప్రకాష్, శ్రీను, సంపత్, లింగయ్య, కుమార్, బాలరాజు, ఎల్లస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది... పేదల కష్టాలు తీరుస్తుంది...

డాక్టర్ మురళీ నాయక్

నవతెలంగాణ-గూడూరు



ప్రజల మధ్య ఉంటూ,వారి కష్టలు వింటూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజలందరికీ అండగా ఉంటుందని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఏజెన్సీ గ్రామమైన మట్టేవాడలో విస్తృతంగాపర్యటించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు రూ. 2.లక్షల రుణమాఫీ,గ్యాస్ సిలెండర్ రూ.500,పోడు భూములకు పట్టాలు, నిరుద్యోగభృతి, పంటకు గిట్టుబాటు ధర, పేదలుసొంత ఇల్లు కల, రైతులకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది పేదల కష్టాలు తీరుస్తుందనిన్నారు.ఈ కార్యక్రమంలో మట్టేవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు వాసం వీరస్వామి,మాజీ సర్పంచ్,బిజ నాగన్న,అశోక్,యూత్ నాయకులు బిజ్జ రణధీర్,ఉపసర్పంచ్ లింగాల అనిల్,బ్లాక్ కార్యదర్శి చిట్టె వెంకన్న,సహాయ కార దర్శి అర్సెం వీరస్వామి,మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్,గోపగని మహేందర్ గౌడ్,చీకటి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు

ఎస్సీ కార్పొరేషన్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు

ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అందజేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాల సమున్నతికి సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా ఎస్సీలలోని పేద రైతులు వ్యవసాయ భూములు అభివృద్ధి, మైనర్ ఇరిగేషన్, విద్యుత్ లైన్లు కనెక్షన్ ఏర్పాటుకు కార్పొరేషన్ ద్వారా నేరుగా రుణాలు పొందవచ్చు అన్నారు. బ్యాంకుల సహకారంతో ట్రాక్టర్లు, సరుకు రవాణా కోసం నాలుగు చక్రాల వాహనాలు, క్యాబ్లు, ఆటోలు, మినీ డైరీ కింద గేదెలు, ఆవులు కొనుగోలుకు కార్పొరేషన్ నుండి మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు దొంగరి శంకర్, జై సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ బిక్షం రెడ్డి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నర్సింహులపేట

నర్సింహులపేట గ్రామ మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకోగా ఆయనను డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ ప్రభాస్ నాయక్ పరామర్శించారు. సోమవారం వరంగల్ కేంద్రంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని, రూ. 3 వేల ఆర్థికసాయం అందజేశారు. వీలైనంత త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించారు. పరామర్శించిన వారిలో రమేష్, వెంకన్న, వెంకన్న తదితరులు ఉన్నారు.

21న సీజ్ చేయబడిన వాహనాలు వేలం

నవతెలంగాణ-గూడూరు

ఈనెల 21.బుధవారం రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు. రెండు అశోక్ లేలండ్ గూడ్స్ క్యారియర్ వాహనాలు, ఒక కారు, ఒక బొలెరో, 2 ఆటోలు, మిగతా ద్విచక్ర వాహనాలు కలవు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు, పోలీస్ స్టేషన్-కేసముద్రం నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాలొనాలని తెలిపారు.

రాజన్న గెలుపు కోసం పనిచేద్దాం : రమేష్ యాదవ్

నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ ఉద్యమం సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిన చరిత్ర డాక్టర్ తాటికొండ రాజయ్యదని ఎవరెవరు ఎన్ని కుట్రలు చేసినా స్టేషన్‌ఘన్పూర్ గడ్డలో తాటికొండ రాజయ్య గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది మాత్రం బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. రాజయ్య ఐదోసారి విజయం సాధించడం కోసం ప్రతీ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. భవిష్యత్ మనదే కష్టపడి పని చేద్దాం రాజన్నను గెలిపించుకుందామని నినాదం ముందుకు వెళ్తామని వివరించారు. రేపు రఘునాథపల్లి మండలంలో మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య పర్యటన ఉందని ఆయన వివరించారు.

ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యం : ఉపేందర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యం మాదిగ ఐక్యంగా ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ యువతకు, విద్యార్థులకు పిలుపు ఇచ్చారు.మండలంలోని కుందారం గ్రామంలో అంబేద్కర్ భవనం వద్ద మాదిగ విద్యార్థులు యువకులతో చైతన్య సమావేశం ఆదివారం రాత్రి నిర్వహించారు. మిషన్ 25 ఎమ్మార్పీఎస్ ఉద్యమ నిర్మాణ ప్రక్రియలో భాగంగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ సాధన కోసం హైదరాబాద్ కేంద్రంగా జరగబోయే భారీ బహిరంగ సభ విజయవంతం కోసం ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, వర్గీకరణ ఆవశ్యకత, ఉద్యమ చరిత్ర, మాదిగ బిడ్డల కర్తవ్యాన్ని వివరిస్తూ చైతన్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి అంతగల్ల మధు మాదిగ నేతృత్వంలో సమావేశానికి ఎమ్మెస్పీ జిల్లా నాయకులు సందెన రవీందర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

తహశీల్దార్ వినయలతను కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-లింగాలగణపురం

లింగాలఘనపురం మండల తహశీల్దార్‌గా బదిలీపై వచ్చిన వినయలతని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల గణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, నేలపోగుల ఎంపిటిసి సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుగిళ్ల నర్సయ్య, కుందారం ఎంపీటీసీ మందపురం రజిత ఉపేందర్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బర్ల కుమార్, జీడికల్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, కందగట్ల సుదర్శన్, చేరబుడ్డి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఏసీపీ రఘుచందర్ తెలిపిన వివరాల ప్రకారం.. డివిజన్ కేంద్రంలో తిరుమల నాథ కాలనీకి చెందిన పొన్నం హరీష్ ఇచ్చిన పిర్యాదు మేరకు తన తల్లిదండ్రులు ఈనెల 17న బంధువుల ఇంటికి వెళ్ళారు. తిరిగి సోమవారం వచ్చి చూడగా ఇంటి తాళంపగులగొట్టబడి ఉందని, బీరువా తెరిచి ఉందని, వస్తువులు చిందర వందరగా ఉండడం చూసి పోలీసులకు సమాచారమిచ్చారు. బంగారు ఆభరణాలు8రింగులు, ఒక పుస్తె, ఒక చైన్, రెండు జతల కమ్మలు, వెండి ఆభరణాలతో పాటుగా, రూ. 75వేలు పోయినట్లుగా తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు. వీరి వెంట ఎస్సై శ్రావణ్ కుమార్ ఉన్నారు.

ఆదివాసీల భవితకు బాటలు వేసిన మహనీయుడు బిడి శర్మ

నవతెలంగాణ-కొత్తగూడ

ఆదివాసుల భవితకు బాటలు వేసిన మహనీయుడు బీడీ శర్మ అని తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు అన్నారు. బిడి శర్మ 92వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలూరి రాజు మాట్లాడుతూ బిడి శర్మ వల్లనే ఆదివాసులకు అన్ని రంగాల్లో అవకాశాలు వచ్చాయని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. ఆదివాసులు తమ భవిష్యత్తు కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముయ్యబోయిన ప్రభాకర్, సతీష్, బంగారి నరేష్, ఈక మహేష్,భాస్కర్, లక్ష్మీపతి, రామారావు పాల్గొన్నారు.

ఆకుపచ్చని తెలంగాణే కేసీఆర్ లక్ష్యం



















నవతెలంగాణ-పెద్దవంగర

అంతరించిపోతున్న అడవులకు పునరుజ్జీవం పోయడం, ఫల, ఔషధ మొక్కలు పెంచి ఆకుపచ్చని తెలంగాణగా మార్చాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి సుధీర్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటి, మాట్లాడారు. కాలుష్యంతో పర్యావరణం దెబ్బతింటుండడంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని పర్యావరణ హితంగానూ తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్,ఎంపీఓ సత్యనారాయణ, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, నాయకులు కోణం రమేష్, ముత్యాల భవాని, జలగం మల్లేష్, చిలుక సిద్ధు, చిలుక మహేష్, దంతాలపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : తెలంగాణ హరితోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మోడల్ మార్కెట్ ఆవరణలో హరితోత్సవ మొక్కలను మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి నాటారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణాలు అందంగా, పచ్చగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, జై సింగ్, మణిరాజ్, జంపా, రవి, శ్రావణ్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నరసింహులపేట : నర్సింహులపేట మండల కేంద్రంతోపాటు మండలంలోని జయపురం. రామన్నగూడెం, పెద్ద నాగారం, పడమటి గూడెంతో పాటు పలు గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఎంపిఓ సోమలాల్, ఏపీఓ భూపాల్ రెడ్డి, జయపురం సర్పంచ్ మందుల యాదయ్య, సత్తిరెడ్డి, జొన్నగడ్డల యాదలక్ష్మి, అధికారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

తొర్రూర్ రూరల్ : హరితోత్సవం కార్యక్రమాన్ని గోపాలగిరి గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్ ఎంపీఓ గౌస్ పాషా ఏపీఓ, పార్థసారథి , రాయిశెట్టి వెంకన్న, గ్రామసర్పంచ్,కష్ణ, కిషన్ సుధాకర్ టిఏలు, శ్రీరామ్ రెడ్డి గ్రామకార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామస్థులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. పోలేపల్లి గ్రామంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ అంకుష్‌తో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, కారోబార్ రాజా, మహిళా సంఘం అధ్యక్షురాలు శీలం అండమ్మ, కే. మహేష్ తదితరులు ఉన్నారు.

లింగాలఘనపురం : మండలంలోని నేలపోగుల స్మశాన వాటికలో సర్పంచ్ దూసరి గణపతి ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ఫీల్డ్ ఆఫీసర్ గ్రామ సెక్రెటరీ నాగరాజు ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నియోజక వర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య సూచనలతో హరితోత్సవం ఘనంగా నిర్వహించి, విరివిగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ, సర్పంచ్ పర్శరాములు, ఎంపీఓ సుధీర్ కుమార్, ఏపీఎం కవిత, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

గార్ల : మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో ఎంపిటీసి ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్,ఎంపిటీసి శీలం శెట్టి రమేష్ అధికారులతో కలిసి సోమవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, ఎంపి వో రజిని, ఎఈ కిషోర్ కుమార్,ఏపివో సజన్ స్వరూప్,పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు.

దంతాలపల్లి : మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ ప్రాథమిక పాఠశాలలో హరితోత్సవం కార్యక్రమానికి మహబూబాబాద్ డిఆర్డిఓ పిడి సన్యాసయ్య సోమవారం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓఅప్సర పాషా, ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్, సర్పంచి దర్శనాల సుస్మిత, ఎంపీటీసీ యాకయ్యా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

















నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక వచ్చి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి.వశ్యా నాయక్, బయ్య సురేష్, వై. సాయికుమార్, రాజేష్, బి. నరసింహారావు, డి. సురేష్, సిహెచ్. కోటేశ్వరరావు,వై శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు...

స్థానిక సాయి బాబా ఆలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు ఎంపిటీసీ మాళోత్ వెంకట్ లాల్, నాయకులు టి.కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసిసి అగ్ర నేత మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్ ఖాన్, చిదురాల వసంతరావు, పోలేపాక నాగరాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రఫీ ఖాన్, చిట్ల సంపత్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మిట్ట గడుపుల యాకూబ్, జాటోత్ రమేష్, గోపాల శ్రీనివాస్ రెడ్డి, తరాల సుధాకర్,ఎండి తాజుద్దీన్, పరాంకుశం శ్రీహరి, కొనకటి మహేందర్, కొండ సురేష్, జెల్లంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు పట్టణ చౌరస్తా వద్ద జనగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ చెంచరపు శ్రీనివాసరెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణ స్వామి, జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు చింత కింది మల్లేష్, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు జాఫర్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు రవి, పిట్టల రాజేష్, వేముల రాజు, రఘు ఠాకూర్, జనగామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట కృష్ణ, కాముని శ్రీనివాస్, భైరగోని చంద్ర తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను సోమవారం మాజీ శాసనసభ్యులు, పీసీసీ సభ్యులు ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాతా శిశు కేంద్రం హాస్పిటల్‌లో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిరటాకోడూరు పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మలారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మోతె శ్రీనివాస్, ఆలేటి సిద్ధిలింగం, లింగాల నర్సిరెడ్డి, బొట్ల నర్సింగ్ రావులు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్చార్జి పిట్టల సతీష్, బండారు శ్రీనివాసు, జాయ్ మల్లేశం, కనుక స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నోముల సోమయ్య, జనగామ మండలం ఉప సర్పంచ్ అధ్యక్షులు అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, సత్యనారాయణ, కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షులు బక్క ప్రవర్తన్, ఉపాధ్యక్షులు గాజుల రాజు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు మండల అధ్యక్షుడు కత్తి స్వామి అధ్యక్షతన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు భాగంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రసూల్, గూడూరు వార్డు సభ్యులు వాంకుడోతు కొమ్మాలు, శ్రీను, పడమటి తండ సర్పంచ్ బాలు హుస్సేని నాయక్, గాజుల గట్టు ఉప సర్పంచ్ ఎలికట్టే వెంకన్న, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, రాసమల్ల రాములు, కృష్ణ, సూర శ్రీను, తంగెళ్లపెల్లి కృష్ణ, సిటీ యూత్ మండల ప్రెసిడెంట్ మండల మల్లేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్యం రవి గౌడ్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలమందల శ్రీను, యువజన నాయకులు నాగరాజు, దోమ సతీష్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పాలకుర్తి : రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులు పనిచేయాలని కోరారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం నియోజక వర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి అధ్యక్షతన గాంధీ చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మాన్యుల్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ చేపూరి చిరంజీవి, మాజీ జెడ్పిటిసి గుర్రం యాదగిరి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కోల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, సీనియర్ నాయకులు మార్క శ్రీనివాస్, గట్టు కోటి, రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక ఏలియ, మహిళ అధ్యక్షురాలు జ్యోత్స్న, యూత్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, ప్రశాంతి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశానికి కాబోయే ప్రధాని అని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని అవుతాపురం గ్రామంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాసోజు సోమచారీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, సుధాకర్, పగిడిపాల గోపాల్, బొదేపల్లి సందీప్, బొమ్మెరబోయిన రవి, రాజు, సోమయ్య, ప్రభాకర్, పగిడిపాల హరీష్, గదేరాజు వెంకటేష్, ఆలేటి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు జలాలను అందించాలి : గౌని ఐలయ్య

ఎన్డీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం దిగ్బంధం

నవతెలంగాణ-బయ్యారం

బయ్యారం పెద్ద చెరువు బయ్యారం, గార్ల మండలాల ఆకలి తీర్చే అన్నపూర్ణగా పేరు గాంచిందదని, ప్రత్యక్షంగా, పరోక్షంగా పాతిక వేల ఎకరాలకు సాగునీ రందిస్తున్న పెద్ద చెరువు పై ప్రభుత్వాలకెప్పుడూ చిన్నచూపేననిప్రభుత్వాలెన్ని మారినా పథకాలెన్ని పెట్టినా బయ్యారం చెరువు అభివృద్ధికి నోచుకోలేదని, బయ్యారం చెరువు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు జాబితాలో చేరిందని, ఇక చెరువుకు నిధుల వరద వస్తుందని మురిపించి మూడు దశాబ్దాలు కావస్తున్నా చెరువు అభివృద్ధికి నేటికీ నయాపైసా కేటాయించిన నాధుడే లేడని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. సోమవారం బయ్యారం మండల కార్యాలయాల ముందు జరిగిన పికెటింగ్ నుద్దేశించి ఆయన ప్రసంగించారు. పూర్తిగా ఎత్తిపోతుల ప్రాజెక్ట అయిన సీతారామ ద్వారా మండలంలోని ఏజెన్సీ, మైదాన గ్రామాలన్నిటికీ సాగునీటి సౌకర్యం కల్పించవచ్చునని, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేసి దీని నుండి తులారం ప్రాజెక్టుకు నీరందించటం ద్వారా మైదాన గ్రామాలన్నిటకీ సాగు నీరు అందించవచ్చని అన్నారు.

కాని కేసీఆర్ ప్రభుత్వం తలాపున వున్న గోదావరి నీటిని ఈప్రాంతానికి ఇవ్వకుండా బయట ప్రాంతాలకు తరలిస్తూ ఏజన్సీ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్నదని, ఇప్పటికైనా ప్రభుత్వంలో బాగస్వాములుగా వున్న ప్రజాప్రతినిధులు స్పందించి ఈప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని అన్నారు. దీనికోసం అధికారులపై, ప్రజాప్రతినిధులపై ప్రజలు వత్తిడి పెంచాల్సిన అవసరం ఉందని, సుదీర్ఘ కాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్న బయ్యారం చెరువు అభివద్ధి కోసం, బయ్యారం మండలానికి సీతారామ ప్రాజెక్టు నీటిని సాధించటానికి రైతాంగం పోరాడాలని పిలుపు నిచ్చారు. పికెటింగ్ నుద్దేశించి పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి



మోకాళ్ళ మురళీ క్రిష్ణ, మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ మైదాన, ఏజెన్సీ మండల కార్యదర్శులు మాధంశెట్టి నాగేశ్వరరావు, సనప పొమ్మయ్యలు ప్రసంగించారు. రెండు గంటల పాటు తాహసిల్దార్, మండలం ప్రజా పరిషత్ కార్యాలయాలలోకి అధికారులను, సిబ్బందిని వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. బయ్యారం ఎస్ఐ రమాదేవి ఆధ్వర్యంలో పోలీసులు గౌని ఐలయ్య, మోకాళ్ళ మురళీ క్రిష్ణ, సనప పొమ్మయ్య, మాధంశెట్టి నాగేశ్వరరావు, బోనగిరి మధులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం, జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, ఎఐకెఎంఎస్ మండల కార్యదర్శి బానోత్ నర్సింహ, పార్టీ మండల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, పాయం సమ్మయ్య, తొగరు కొమరయ్య, పూనెం చిన లింగన్న, సూరబాక రాంబాబు, అరెం కోటమ్మ, ప్రజా సంఘాల నాయకులు ధారావత్ మంగీలాల్, బండి ప్రభాకర్, గుండెబోయిన లింగమల్లు, మెంగు భగవాన్, కొదుమూరి వీరభద్రం, , చందా అరుణ, కుంజ నర్సమ్మ, నూతక్కి భూషణ్ రావు, చెరువు ఆయకట్టు రైతులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పారదుగు నాగేశ్వరరావు, కొల్లి సూరయ్య, మల్లంపాటి బలరాం, కండెపునేని సుధాకర్, మాధంశెట్టి రామయ్య, బండి నర్సింహారావు, శీలం రఘుపతి, బలుసు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీవో హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి : రాపర్తి రాజు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



బచ్చన్నపేట మండలంలో రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారకభవనంలో సీపీఎం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ రామకృష్ణయ్య మృతి పై కుటుంబ సభ్యులు ఆరోపణ లన్నింటిని ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకొని నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరపాలని, హత్య వెనకాల ఎవరైతే ఉన్నారో వారిని బయటపెట్టి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు మాసంపల్లి నాగయ్య, సోమఅశోక్ బాబు, ముస్కుఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నర్మెట్ట



సేవాలాల్ సేన నర్మెట్ట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రకృతి సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు మల్కాపేట గ్రామంలో సేవాలాల్ సేన నర్మెట మండల అధ్యక్షులు ధరావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసినటువంటి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ ఏరువాక కేంద్రం నుండి వ్యవసాయ శాస్త్రవేత్త మధు శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతము వ్యవసాయం సాగు విధానాలపై వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్నటువంటి బయటికి రావాలంటే వ్యవసాయ రంగం బాగుపడాలంటే ఏకైక మార్గం సేంద్రియ వ్యవసాయమని దీనివల్లనే భూమి సారవంతమైన కమతాలుగా ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. రసాయనాలు అధికంగా వాడటం వల్ల భూమి మొత్తం సారాన్ని కోల్పోయి నిస్సారంతో పంటలు పండక రాబోయే రోజుల్లో ఆహార కొరత ఏర్పడే అవకాశం ఉంటుందని, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయం చేయడం వల్ల పంటలు అధిక దిగుబడి రావడం అదేవిధంగా సేంద్రియ పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్‌తో అమ్ముకోవచ్చని అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు వెంకన్న, గిరిబాబు, హరినాథ్, మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ విధానంతో పంటలు పండిస్తూ విధానంపై స్థానిక రైతులతో వీరి అనుభవాన్ని పంచుకున్నారు. సేంద్రియ వ్యవసాయ సేద్యం వల్ల వ్యవసాయంగానే, పర్యావరణాన్ని రక్షించుకోవచ్చు అన్నారు. స్థానిక నర్మెట మండల వ్యవసాయ అధికారి సంతోషి మాట్లాడుతూ పాలేకర్ వ్యవసాయ సాగు విధానాల వ్యవసాయ రంగాన్ని సులభతరంగా చేసుకోవచ్చు అన్నారు. ప్రస్తుత సీజన్లో అందుబాటులో ఉన్న పంట పొలాలలో జీలుగా వేసుకోవడం ద్వారా కూడా భూమిని సారవంతంగా చేసుకోవచ్చని తెలిపారు. ఏఈఓ వరలక్ష్మి మాట్లాడుతూ మీరు సంవత్సరానికి ఒకసారి భూ పరీక్షలు చేసుకొని భూమిలో ఉన్న పోషకాలను బట్టి మోతాదు ఎరువులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు ధారావత్ శంకర్ నాయక్, మలకపేట గ్రామ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్,నర్మెట్ట ఉపాధ్యక్షుడు సుమన్, మలకపేట సర్పంచ్ రజిత రవీందర్ గారు, జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు రామన్న గారు, ఉప సర్పంచ్ బాల్ సింగ్, అశోక్, సురేష్, ప్రవీణ్, లాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
మంగళవారం 20 జూన్ 2023 7

ఆటలతో మానసిక ఉల్లాసం : ఎస్పీ



నవతెలంగాణ - ములుగు

ఆటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. ములుగు జిల్లా పోలీస్ శాఖ సోమవారం పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్పోర్ట్స్ మీట్ నిర్వహించాగ పోటీలను ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూసబ్ డివిజనల్ వారీగా టీములను విభజించి ఆడించడం జరిగిందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పేర్కొన్నారు. ఆటలతో మానసిక ఉల్లాసం, శారీరక ద్రుడత్వం లభిస్తుందని ఈ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా క్రికెట్ వాలీబాల్ బాడ్మింటన్ లాంటి స్పోర్ట్స్ ను నిర్వహించడం జరిగిందని మహిళలకు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, జిల్లా సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-పలిమెల

దుద్దిళ్ళ శ్రీను బాబు సమక్షంలో పలిమెల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నుండి 20 మంది యువకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుచ్చమ్మ, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్‌రావు, మండల యూత్ అధ్యక్షులు రాజేందర్, పలిమల ఎంపిటిసి కళ్యాణి, మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య







నవతెలంగాణ - ములుగు

మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణ ఉంటేనే మానవ జన్మకు, మనుగడ సాధ్యం అని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం ములుగు మండలంలోని జాకారం అటవీ బ్లాక్ లో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ వేడుక కార్యక్రమంలో ఎస్పీ గౌస్ ఆలం, డిఎఫ్ఓ. రాహుల్ కిషన్ జాదవ్, గ్రంధాలయ చైర్మన్ గోవింద నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కలిసి కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద పచ్చదనం పెంపొందించేందుకు జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పై రూపొందించిన ఫోటో గ్యాలరిని పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ కవర్ పెంచేందుకు 2015లో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. రాష్ట్రంలోనే 76 శాతం అటవీ ప్రాంతమని, 70లక్షలు ఎకరాలలో విస్తీర్ణం కలిగివున్న ప్రాంతమని అన్నారు. కరీంనగర్, హైదరాబాద్, వరంగల్, రంగారెడ్డి, జిల్లాలతో పోలిస్తే ములుగు జిల్లా వాతావరణం చాలా అద్భుతంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల సమీక్ష సమావేశంలో హరితహారం మొక్కల రక్షణ గురించి మొదటగా ప్రస్తావిస్తారని తెలిపారు. హరితహారంలో ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 103.43 లక్షల నాటిన మొక్కలను అటవీ శాఖ అధికారులు సిబ్బంది ప్రత్యేక చొరవ చూపించి మొక్కల పెరుగుదలకు కృషి చేయించడం జరిగిందని అభినందించారు. 9వ విడత హరితహారంలో జిల్లా వ్యాప్తంగా 14.50 లక్షల మొక్కలను నాటవలసి ఉంటుందని, అందులో 50 శాతం అటవీశాఖ అధికారుల బాధ్యతనే తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో హరిత హారం ద్వారా పచ్చదనం గణనీయంగా పెరిగిందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సైతం మొక్కలు పెంచడానికి, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలనికలెక్టర్ సూచించారు. ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ ఒక చెట్టు పెంచాలంటే 10 సంవత్సరాలు పడుతుందని, మన భవిష్యత్తు తరాలకు నివాస యోగ్యమైన పర్యావరణాన్ని అందించడం కోసమే తెలంగాణకు హరితహారం అన్నారు. గ్రంధాలయ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ముఖ్యమంత్రి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి మద్దతు నిచ్చి వాటిని రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేస్తూ ఉండేవి కానీ వాటిని రక్షించ లేక పోయే వారని తెలిపారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, మానవుల అందరి బాధ్యత అని అన్నారు. మొక్కలు గొప్పతనం వర్ణించలేనిదని, పూర్వ కాలంలో మొక్కలు మానవునికి ఆయుర్వేదిక్ మెడిసిన్ ల పనిచేసేవన్నారు. మొక్కల సంరక్షణ కోసం హరిత నిధి సైతం ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలకు ఆదాయం తెచ్చిపెట్టే సంపద వనాలను, హరితోత్సవం పేరుతో ఈరోజు జరుపుకుంటున్నామని తెలిపారు. ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పీ సంకీర్త, ఎఫ్డీఓ లు జోగేందర్,ఎఫ్ఆర్ఓ శంకర్, జాకారం సర్పంచ్ రమేష్, ఎఫ్ఆర్ఒ లు, ఎఫ్బిఓ లు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హరిత తెలంగాణ లక్ష్యంగా కృషి చేయాలి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో భాగంగా 9వ విడత హరితహారం కార్యక్రమం మహాదేవపూర్ మండలం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద సోమవారం ఎంపీపీ బి రాణి బాయి రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 5 ఎకరాల నర్సరీలో, కాళేశ్వరం ముక్తి వనం దగ్గర అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హరితోత్సవం కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ భూసేకరణ, ప్రాజెక్టు నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన నాయకుడు అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధుకు బ్యారేజి నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. నర్సరీ ప్లాంటేషన్ సంరక్షకు వాచర్స్‌ను నియమించాలని అన్నారు. సర్పంచ్ లు నూతన గృహ నిర్మాణ చేపట్టే వారికి తప్పనిసరిగా ఇంటిదగ్గర మొక్కలు నాటాలి అనే నిబంధనను పెట్టాలని సూచించారు. ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తో నేడు పుట్టిన రోజు అంటే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేయాలి అనే విధంగా చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, ఎంపీపీ బి రాణిబాయిరామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచ్‌లు శ్రీపతి బాపు, లక్ష్మారెడ్డి, జవ్వాజి పుష్పలత తిరుపతి, వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజ్, బిఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, మహదేవ పూర్ ఎస్ ఐ బావని సేన్, బీఆర్ఎస్ మహిళ విభాగం నియోజకవర్గం ఇన్‌చార్జి కేదారి గీత, ఎఫ్‌డీఓ వజ్ర రెడ్డి, ఎంపిడిఓ రవీంద్ర నాథ్, ప్రకాష్ రెడ్డి, ఎంపీఓ ప్రసాద్, ఏపిఓ రమేష్, ఐకేపి ఏపీవో రవికుమార్, సిడిపిఓ రాధిక, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అలీమ్ ఖాన్, మండల కోఆప్షన్ మసూద్ అలీ, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, ఉపాధ్యక్షులు చకినరపు చంద్, సీనియర్ నాయకులు బన్సొడ రామారావు, పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి దబ్బేట రవీందర్, పార్టీ మహాదేవ పూర్ పట్టణ అధ్యక్షులు రేవెల్లి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మానవ మండుగడకు హరిత హారం

పలిమెల : హరిత ఉత్సవ కార్యక్రమంలో పలిమెల గ్రామపంచాయతీ పరిధి బోడయిగూడెం ఆవాసంలో మెగా ప్లాంటేషన్ నిర్వహించారు. సర్పంచ్ జవాజి పుష్పలత ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ కేశటి సాయిరాం పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్ రమేష్, మీట్ కష్ణ, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ములుగు

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీతక్క కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ దేశంలో రాష్ట్రం లో కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలకు పార్టీలకు బుద్ధి చెప్పడం కోసం పేద ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడం కోసం దేశాన్ని ఐక్యం చెయ్యడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 150 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన నాయకుడు రాహుల్ గాంధీ రాహుల్ గాంధీ పాదయాత్ర స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలసికట్టుగా పని చేసి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల,గ్రామ, నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గోవిందరావుపేట : రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. అనంతరం వెంకటకష్ణ మాట్లాడుతూ భారతదేశానికి రాబోయే రోజుల్లో కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని, నిర్మలమైన, నిష్కల్మషమైన హదయంతో సాటి వారిని గౌరవిస్తూ, అక్కున చేర్చుకునే గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. కావాలనే బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ ని ఎంపీ పార్లమెంట్ బహిష్కరణ చేశారని, ప్రజా సమస్యలపై ఆయన చేస్తున్న పోరాటం, అధికార ప్రభుత్వం దోపిడీని ప్రశ్నించినందుకు బీజేపీ ప్రభుత్వం కావాలనే కక్ష్య పూరితంగా వ్యవహరించిందని, రాహుల్ జోడో యాత్ర వల్ల వచ్చిన గుర్తింపుని ఓర్చుకోలేకపోయారని అయినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో విజయకేతనం ఎగురవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెండేం శ్రీకాంత్, జెట్టి సోమయ్య, గోపిదాసు ఏడుకొండలు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జంపాల చంద్రశేఖర్, గోపిదాసు వజ్రమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

కాటారం : కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంతో పాటు, రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాహుల్ గాంధీ నేతత్వంలో అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కషి చేయాలని పేర్కొన్నారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపీపీ తిరుమల తిరుపతి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ రెడ్డి ,డిసిసి ఉపాధ్యక్షులు సమ్మిరెడ్డి ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వంశవర్ధన్ రావు, కోఆప్షన్ సభ్యుడు ఎండి అజీజ్, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీకాంత్, టౌన్ ప్రెసిడెంట్ పసుల మొగిలి, నాయకులు పాల్గొన్నారు



చిట్యాల : కాంగ్రెస్ పార్టీ దేశ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాబోయేది రాహుల్ గాంధీ నేతత్వంలో కాంగ్రెస్ సర్కారేనని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కషి చేయాలని కోరారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి , మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య, బీసీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు శ్రీనివాస్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోట్ల రవి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అల్లకొండ కుమార్. బండి రాజు, రమేష్, బుర్ర కష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్ : మండల కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ 53వ జన్మదినాన్ని పురస్కరించుకొని మహదేవపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ఈ దేశం కోసం త్యాగం చేసినటువంటి కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని అన్నారు. త్యాగం అనే పదం కాంగ్రెస్ పార్టీకి పర్యాయ పదంగా ఉందని, ఈనాడు అనుభవిస్తున్న ఈ తెలంగాణ కూడా నాడు సోనియా గాంధీ మానవతా హృదయంతో ఈ ప్రాంతానికి కానుకగా ఇచ్చిందని తెలిపారు. జెడ్పిటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, కుదురుపల్లి సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రణయ్, బుర్రి శివరాజు, తన్నీరు రాఘవేంద్ర, సంతోష్, సత్యం, వెంకటరమణ పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌తో తునికాకు కూలీల మొర

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని తునిక కూలీలు అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠికి తూనీకాకు కూలీలు మొరపెట్టుకున్నారు. సోమవారం హరితహారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆమెతో మాట్లాడుతూ తునికాకు కాంట్రాక్టర్లు గత నెల రోజుల క్రితం తునికాకు కోసినప్పటికీ ఇప్పటివరకు అకౌంట్ లో డబ్బులు జమ చేస్తానని చెప్పడం వరకే జరిగింది. కానీ ఇప్పటివరకు డబ్బులు అకౌంట్లో పడలేదని తమకు న్యాయం చేయాలని, తూనికాకు కూలీలు మొరపెట్టుకున్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి డబ్బులు వచ్చే విధంగా కషి చేస్తానని అన్నారు. అలాగే మండల కేంద్రంలో కోతుల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నివారించేందుకు కృషి చేయాలని మండల ప్రజలు ఆమెకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్,సర్పంచ్ సునీల్ దోర ,పిట్టల సారయ్యమహిళలు తదితరులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్

నవతెలంగాణ-రేగొండ




ఈనెల 22న జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ భారీ బహిరంగ సభకు రానున్నట్లు విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలో బిజెపి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికలలో భూపా లపల్లిలో బిజెపి జెండా ఎగరవేయడానికి కార్యకర్తలందరూ కష్టపడి పని చేయా లని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి ఉదయ ప్రతాప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నం పెళ్లి పాపయ్య చదువు రామచంద్రారెడ్డి, నాగపురి రాజమౌళి గౌడ్, చందుపట్ల సత్యపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు రాయరాకుల మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడు నూతల నిషిధ రెడ్డి, ఎరుకల గణపతి, నియోజకవర్గ కన్వీనర్ మూడే రవీందర్, జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్ , మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్లలో గుప్తనిధుల అన్వేషణ ?

కలకలం సష్టిస్తున్న తవ్వకాలు

పురాతన ఆలయాలు, గుట్టలే టార్గెట్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలో గుప్తనిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు కొందరు అన్వేషిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొంతమందికి నిధులు దొరికాయని పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి.తమ భూముల్లో నిధులు భారీగా తవ్వకాలు చేస్తున్నారని పలువురు రైతులు సైతం ఇటీవల కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. గుప్తనిధుల అన్వేషణ గత రెండు నెలలుగా జోరుగా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఎక్కువగా గుప్తనిధుల కోసం కాపురం పురాతన గుట్టలు,ఆలయాల్లో, బయన్నా గుట్టలపై, పేద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల సరిహద్దుల్లో సందరెల్లి పురాతన ఆలయాల్లో, ఇటీవల కొత్తగా మానేరు ఒడ్డున ఉన్న సెల్లు, పురాతన బండరాళ్లపై, ఉర చెరువు పరివాహక ప్రాంతంలో భారీగా తవ్వకాలు చేపట్టినట్లుగా ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టే వ్యకులు ముఖ్యంగా రాత్రి వేళల్లో జేసిబిలతో సైతం తవ్వకాలు చేస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుప్తనిధుల వేటగాళ్ళు ఎక్కువగా చిట్యాల, టేకుమట్ల, పెద్దపల్లి జిల్లాలోని అడవి శ్రీరామ్ పూర్,ముత్తారం నుంచి గుర్తు తెలియని వ్యక్తులు స్థానికులతో కలిసి రాత్రి వేళల్లో తవ్వకాలు చేస్తున్నట్లుగా బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుప్తనిధుల తవ్వకాలు చేపట్టిన ప్రదేశాల్లో కోడిగుడ్లు, నిమ్మకాయలు, వెంట్రుకలు తదితర ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గుప్త నిధుల తవ్వకాలు జోరుగా సాగుతున్నాయనే సమాచారం అధికారులకు తెలిసిన చోద్యం చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు గుప్తనిధుల కేటాళ్లను పట్టుకొని, పురాతన ఆలయాలు,గుట్టలను కాపాడాలని పర్యటకులు కోరుతున్నారు.గుట్టను తవ్వి చెదను చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకై ఊరూరా కదలాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఊరూరూ కదలాలని, రాజకీయ శక్తిగా ఎదగడానికి సిద్ధం కావాలని గ్రామాలు దండోరోద్యమ కేంద్రాలుగా మారాలని, చివరిదశకు చేరుకున్న అంతిమ యుద్ధంలో ఎస్సీలు రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయకుమార్ పిలుపునిచ్చారు సోమవారం భూపాలపల్లి మండలంలోని పులురామయ్యపల్లి, మహబూబ్ పల్లిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. త్వరలో హైదరాబాద్ కేంద్రంగా మాదిగల ప్రభంజనం జరగనుందని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మందితో ప్రభంజనాన్ని చూపెడతామని అన్నారు. ఉద్యమం ప్రస్తుతం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో గ్రామాలను దండోరోద్యమ కేంద్రాలుగా మార్చి తమ శక్తిని చాటుకోవాలని అన్నారు. ఊరూరు కదిలేలా మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ఉద్యమం దక్షిణ భారతదేశం మొత్తం బలంగా విస్తరించిందని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని దాటివేసి ముందుకు వెళ్లే పరిస్థితి పాలకులకు కనపడడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అంశమే రాజకీయ ఎజెండాగా ఉంటుందని ఈసమయంలో జాతి భవిష్యత్తు కోసం ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా ఊరూరా మాదిగలంతా ఏకమై ఉద్యమం వైపు కదలాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ తక్షణమే పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి అన్యాయం చేస్తుంటే, రాజకీయ పక్షాలు మౌనం వహిస్తున్నాయని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు సొంత రాజకీయ అస్థిత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మంద కష్ణ మాదిగ నేతత్వం లో జరుగుతున్న పోరాటానికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల కన్వీనర్ అంతడుపుల సురేష్ ,ఎంఎస్పి పట్టణ కన్వీనర్ దోర్నాల రాజేందర్, ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ భరత్, అనిల్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గసిగంటి సాగర్, ఎమ్మెస్పీ గ్రామ కమిటీ అధ్యక్షులు పాముకుంట్ల భద్రయ్య, సారయ్య రమేష్ రాజు పవన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు..

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి : మున్నూరు కాపు సంఘం

నవతెలంగాణ- ములుగు



రాష్ట్రంలో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏటా ఐదు కోట్ల నిధులు కేటాయించాలని మున్నూరు కాపు సంగం జిల్లా కన్వీనర్ పుట్టల మధుసూదన్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ఆదేశానుసారం మున్నూరు కాపుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ కు అందించారు. అనంతరం మధుసూదన్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు 40 లక్షల మంది పైగా ఉన్నారనీ, రాష్ట్రంలోని మున్నూరు కాపులు అందరూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారనీ, అధిక శాతం కూలి నాలి చేసుకుంటూ వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్నారన్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక, ఉన్నత విద్యను అభ్యసించలేక, విద్యా ఉపాధి ఉద్యోగ రంగాలలో వెనుకబడిపోయి కూలీలుగా మారుతున్నారనీ అన్నారు.మున్నూరు కాపులు అభివద్ధి కోసం మా న్యాయమైన కోరికలు మీ ద్వారా ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారని కోరుకుంటున్నమన్నారు. సుదీర్ఘకాలంగా మేము కోరుతున్న మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి ఐదువేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలనీ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాలలో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థినీ విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలనీ,కోకాపేటలో మున్నూరు కాపులకు ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమి ఐదు కోట్ల రూపాయల నిధులు ఏ విధంగా సరిపోవటం లేదని జనాభా నిష్పత్తి ప్రకారం దానిని రెట్టింపు చేయాలని కోరుతున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నేతలు సిరికొండ బలరాం పటేల్, చింతనిప్పుల బిక్షపతి పటేల్, చాగర్ల ఐలయ్య పటేల్, ఆకుతోట చంద్రమౌళి పటేల్, నల్లెల్ల రవీందర్ పటేల్, చక్రవరాజు పటేల్, గంద్రాత్ శ్రీధర్ పటేల్, శ్రీను పటేల్,సుంకరి చంద్ర ప్రకాష్ పటేల్,కిరణ్ పటేల్,రాజు పటేల్,విజేందర్ పటేల్, గందె మధు పటేల్,గండు రవీందర్ పటేల్,గుండా బిక్షపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 30 వరకు గడువు పొడిగించాలి : జి రవిగౌడ్

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర ప్రభుత్వం చేతి వత్తి దారులకు(బీసీ లకు) లక్ష రూపాయలు ఆర్థిక సాయం దరఖాస్తు కోసం ఈనెల 20 న ఆఖరు తేది పెట్టారని తక్షణమే దరఖాస్తు తేదీని జూన్ 30 వరకు పొడిగించాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 2018లో కూడా బీసీ లకు ఆర్థిక సాయం అంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి కొంతమందికి మాత్రమే కేవలం 50 వేలు ఇచ్చి చేతులు దులుపు కుందని విమర్శించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి వత్తి దారునికి లక్ష సాయం ఎటువంటి శరతులు లేకుండా అందించాలని కోరారు. కులం, నివాసం, ఆదాయం సర్టిఫికెట్ కోసం మండల ఆఫీస్ ల చుట్టూ ఎండలో పడిగాపులు గాస్తు వడదెబ్బకు గురి అవుతున్నారని అన్నారు. విద్యార్థులు కూడా ఇబ్బందులుపడుతున్నారని అన్నారు.



అటవి హక్కుల చట్టాన్ని అమలు చేయాలని ఐటీడీఏ ఏపీవోకు వినతి

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం

అటవీకుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఏమిటి దావుదు డిమాండ్ చేశారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏపీఓ వసంతరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా దావుద్ మాట్లాడుతూ తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు ఎలాంటి హక్కులు ఆధారాలు లేవనే ఉద్దేశంతో 2005 డిసెంబర్ 13వ తారీకు వరకు సాగులో ఉన్న ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల మించకుండా గిరిజన ఇతరులకు మూడు తరాలు సాగులో ఉంటే హక్కు కల్పించాలని భద్రాచలం ఎంపి మీడియం బాబురావు పొలిట్ బ్యూరో సభ్యురాలు బందకరత్తులు కలిసి చట్ట రూపకల్పన చేశారన్నారు. 2006లో పార్లమెంట్లో రూల్స్ ఫ్రేమ్ చేయించి చట్టబద్ధత కల్పిస్తే నేటికీ తెలంగాణలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా నేటి వరకు సంపూర్ణ హక్కులు కల్పించలేదని అన్నారు. ఒక తరం దగ్గర పడ్డ అసంపూర్ణంగానే ఉందని అధికారులపై దావూద్ మండిపడ్డారు. భూపతిపూర్ చిట్యాల మలకపల్లి అతికొద్ది కాలం క్రితం వరకు కరెంటు రోడ్లు కనీసం ఎర్ర బస్సు కూడా తెలియని ఈ గిరిజన అభాగ్యులకు ఆదివాసీ గిరిజన గ్రామాలైన ఈ గ్రామాల్లో గిరిజనులకు హక్కులు కల్పించని ప్రభుత్వం గిరిజన పేదలకు ఇంకా హక్కు పత్రాలు ఇవ్వడం అంటే ఎండమావులే అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా వెంటనే సర్వే నిర్వహించిన గ్రామాల్లో వారి దరఖాస్తులు పరిశీలన చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిడం లక్ష్మణరావు, పీరీల లక్ష్మి, చరప పద్మ, చిడం నాగరత్నం, సోయం భద్రయ్య, పునెం చుక్కయ్య, సోడి కోసయ్య, తదితరులు పాల్గొన్నారు.



నేడు జిల్లాస్థాయి కృత్య మేళా

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ విద్యా దినోత్సవం రోజు నిర్వహించనున్న కృత్యమేళాను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సోమవారం తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి తొలిమెట్టు లో భాగంగా జిల్లా స్థాయి కత్యమేళాను జూన్ 20వ న (నేడు) చల్వాయి ఆదర్శ పాఠశాలలోనిర్వహించనున్నటు తెలిపారు. ఇందులో తెలుగు, ఆంగ్లం, గణితం, ఎన్విరాన్మెంటల్ సైన్స్ కు సంబంధించి మొత్తం 90 ఎగ్జిబిట్స్ తో 90 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఇందులో నుండి ప్రతి సబ్జెక్టుకు రెండు చొప్పున ఎనిమిది ఎగ్జిబిట్లు మరియు ఉపాధ్యాయులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మరింత సమాచారం కోసం సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి ని సంప్రదించాలని తెలిపారు. తొలి మెట్టు కార్యక్రమం సమన్వయకర్త బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కతమేళాకు ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయులు సంబంధిత టిఎల్ఎం ఎగ్జిబిట్ మరియు రాత ప్రతితో విధిగాహాజరుకావాలని కోరారు.

మొక్కలు నాటిన పోలీసులు

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

భర్త వేధింపులు తాళలేక....

ఎన్ హెచ్ఆర్‌సి సభ్యులతో కలిసి ఎస్పీకి ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు



తన భర్త కాపురానికి తీసుకెళ్ల కుండా వరకట్న వేధింపుల కు గురిచేస్తూ తననుతీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన మాచర్ల నిహారిక సోమవారం జిల్లా ఎన్ హెచ్ ఆర్సీ(హుమన్ రైట్స్ కౌన్సిల్) సభ్యులతో కలిసి భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీనివాసులు కు ఫిర్యాదు చేసింది. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా పెద్దాపూర్ గ్రామానికి చెందిన తాను తడిచెర్ల గ్రామానికి చెందిన మాచర్ల సంతోష్ తో తనకు 2020 సంవత్సరంలో వివాహం జరిగిందని పేర్కొంది. వివాహం చేసుకున్న సంవత్సరం వరకు బాగానే చూసుకున్న సంతోష్ ఏడు నెలల గర్భిణిగా ఉన్న సమయంలో పుట్టింటికి పంపిం చాడని, అనంతరం బాబు జన్మించిన తర్వాత కాపురానికి తీసుకెళ్లకుండా అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నట్టు పేర్కొంది. ఈ విషయంపై పెద్ద మనుషులు సమక్షంలో పలుమార్లు పంచాయతీలు నిర్వహించి, ఇటీవల కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఇటీవల ఎన్ హెచ్ ఆర్సీ కి సైతం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా సోమవారం జిల్లా ఎస్పీకి సైతం ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈ విషయం పై హుమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా నాయకులు బాధిత మహిళ నిహారికకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామని ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎక్కడా జరిగిన అక్కడ మహిళలకు అన్యాయం జరిగేంత వరకు పూర్తి స్థాయిలో న్యాయ రక్షణ కోసం ఎన్ హెచ్ ఆర్సీ అండగా ఉంటామని తెలిపారు. వారి వెంట ఎన్ హెచ్ఆర్ సి జిల్లా అధ్యక్షులు సబావత్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి, ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు తూండ్ల శ్రీనివాస్, మల్హర్ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు సుధాకర్ ఉన్నారు.



నేడు మండలంలో మంత్రి ఎర్రబెల్లి పర్యటన

కేజీబీవీ భవనం, జీపీలు ప్రారంభం - పోచారం, గొట్టిపర్తి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-పెద్దవంగర

నేడు పెద్దవంగర మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించనున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి పర్యటన ఏర్పాట్లను పరిశీలించి, వివరాలను సోమవారం ఆయన వెల్లడి చేశారు. పోచారం గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి, పోచారం-గొట్టిపర్తి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. చిన్నవంగర గ్రామంలో నూతనంగా నిర్మించిన కేజీబీవీ భవనం, బావోజీ తండా, బొమ్మకల్లు నూతన గ్రామపంచాయతీ భవనాలను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. చిట్యాల, గంట్లకుంట గ్రామాల్లో మన ఊరు-మనబడి అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, పలు గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాలను మంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. మంత్రి పర్యటనకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, బానోతు వెంకన్న, నునావత్ బాలు నాయక్, రాసాల సమ్మయ్య, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, మద్దెలసారయ్య, కూకట్ల లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి మణికుమార్, యూత్ నాయకులు కూకట్ల యాకన్న, కూకట్ల శ్రీశైలం, సముద్రాల ఐలయ్య, కాలేరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని ముంగిమడుగు, రామన్నగూడెంతోపాటు తండాలలో పలు గ్రామపంచాయతీ పరిధిలోని వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. సోమవారం మండలంలోని రామన్నగూడ గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచుల, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వలన వీధిలైట్లు ఏర్పాటు చేయడం లేదని పలు గ్రామపంచాయతీ పరిధిలోని గత 20 రోజుల నుంచి వీధిలైట్లు లేక ప్రజలు పలు సమస్యలు ప్రజాప్రతినిధులకు అధికారాలకు చెప్పిన కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నిధులలో నిధులు ఉన్న కూడా వాటిని ఖర్చు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పలు గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

జిల్లా కేంద్రంలో కవి సమ్మేళనం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 20న విద్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో ఉదయం 11:30 గంటలకు కవి సమ్మేళనం నిర్వహించబడునని,అదేవిధంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడునని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కవులు, రచయితలు, పుస్తక ప్రియులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి. శ్రీలత కోరారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నేలపోగుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, గొల్ల కొమురయ్య, గైని అంజయ్య, వడ్లకొండ సత్తయ్య, కందగట్ల భాస్కర్, గైని అబ్బాయ్య, గైని ఆంజనేయులు, జనగాం అబ్బ సాయిలు, భాషిపాక బిక్షపతి, కుమార్, యూత్ నాయకులు గైన ప్రవీణ్, తేరాల శ్రీకాంత్, ఆకుల సాయి, జనగాం నరసింహ, మైల రాజు, గుగ్గిళ్ళ నాగరాజు, గుగ్గిళ్ళ ప్రభాకర్, గుగ్గిళ్ళ సాగర్, గైని నవీన్, వడ్లకొండ శ్రీధర్, పన్నీరు అరుణ్, తేరాల బాను, గైని నవీన్, గుగ్గిళ్ళ గణేష్, గుగ్గిళ్ళ శివశంకర్, గుగ్గిళ్ళ దయాకర్, గుగ్గిళ్ళ ఉదయ్, బన్నీ, చందు, సుదర్శన్, గ్రామ పెద్దలు గైని భిక్షంగౌడ్, బాలగాని కొమురయ్య కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కేజీకేఎస్ చైతన్య సభలను జయప్రదం చేయండి

కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



కల్లుగీత కార్మికుల సమస్యల సాధన కోసం నిర్వహించే చైతన్య సభలను జయప్రదం చేయాలని కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గల గౌడ కమ్యూనిటీ హాల్లో చైతన్య సభల వాల్పోస్టర్లు కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్, కమ్మగాని రమేష్ గౌడ్లతో కలిసి ఆవిష్కరించారు. కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యుడు బండి కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వెంకట మల్లయ్య మాట్లాడుతూజనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 29,30 న జరిగే కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర చైతన్య సభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులందరినీ రాజకీయ పార్టీలకు కతీతంగా ఐక్యం చేస్తూ హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న కార్యకర్తల చైతన్య సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 2022 అక్టోబర్ 19,20,21 తేదీల్లో రాష్ట్ర మహాసభల యాదగిరిగుట్టలో అత్యంత జయప్రదంగా నిర్వహించామన్నారు. వేలాది మందితో బహిరంగ సభ చరిత్రలో ఎన్నడు జరగని విధంగా రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల సమస్యలను చర్చించి 25 తీర్మానాలు చేసి ప్రభుత్వానికి సమర్పించామన్నారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ కొన్ని హామీలు ఇచ్చారు. గీతన్న బందు, ద్విచక్ర వాహనాలు సేఫ్టీ మొకూ సొసైటీలకు లిక్కర్ షాప్‌లో రిజర్వేషన్ వెంటనే అమలు చేస్తామన్నారు. మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంఘం ఆందోళలు నిర్వహిస్తున్నదన్నారు. కుల వృత్తి దారులకు ఆర్థిక సాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. జీవో నెంబరు 5 ప్రకారం వివిధ వృత్తులు చేసేవారితో పాటు కల్లుగీత కార్మికులు కూడా అర్హులే అని అప్లికేషన్ చేసుకోవచ్చన్నారు. 20 తేదీ వరకు లాస్ట్ డేట్ అని ప్రభుత్వం ప్రకటించిందని, తహసిల్దారు ఆఫీస్ నుండి కులం ఆదాయం సర్టిఫికెట్లు రావడానికి సమయం కనీసం 10 రోజుల సమయం పడుతుందని, కులవృత్తులకు ఆర్థిక సహాయం చేసే పథకానికి గడువు తేదీని పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, ఉప్పునుంతల అయోధ్య, కేజీ కేఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కమ్మగాని వెంకటేష్ గౌడ్, మూల మహేష్, కమ్మగాని దేవయ్య, కమ్మగాని పరుశరాములు, కమ్మగాని రాజు, కమ్మగాని రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-నర్సింహులపేట



2023-24 విద్యా సంవత్సరంనకు సంబంధించిన పాఠ్య పుస్తకాలను, వర్క్ బుక్‌లను, నోట్ బుక్‌లను మండలంలోని వివిధ పాఠశాలలకు మండల విద్యా వనరుల కేంద్రంలో పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి గుగులోతు రాము తెలిపారు. మండలంలోని 34 ప్రాథమిక పాఠశాలలకు, 10 ప్రాథమికోన్నత పాఠశాలలకు, 2 ఉన్నత పాఠశాలలకు, 1 మోడల్ స్కూల్, 1 కేజీబీవీలలో చదువుతున్న 2731 విద్యార్థులకు గత మూడు రోజుల నుండి పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భూక్యా లక్ష్మీ, సీఆర్పీలు శేషకుమార్, రవి, నరహరి, వీరన్న, యాకాంబరం, మెసెంజర్ సైదులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కకు రాఖీ కట్టిన మహిళ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ద ఉత్సాహం హరితోత్సవం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ సతీమణి శ్రీమతి దివ్య తాను పెంచుకున్న మొక్కకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షిత: అనడమే కాదు మొక్కను పరిరక్షించే కార్యక్రమం ఉద్యమ స్ఫూర్తిగా కొనసాగించాలని అన్నారు. కేసీఆర్ భావితరాల కోసం హరితహారం కార్యక్రమం చేపట్టారని కొనియాడారు. తెలంగాణలో ప్రతి ఒక్కరు తమ శక్తిమేర చెట్లు నాటుతూ పరిరక్షించాలని అంతేకాకుండా ఆరోగ్యం, పర్యావరణం భవిష్య త్తు తరానికి పచ్చదనం అందించాలని ప్రపంచానికి ఒక దిక్సూచిలా తెలంగాణ రాష్ట్రం ఉండాలని అన్నారు. తన ఇంటి ఆవరణలో వారి సతీమణి శ్రీమతి దివ్య ఫల, ఔషధ మొక్కలు నాటారని మొక్కను పరిరక్షిస్తూ నేడు రాఖీ కట్టడంతో తెలంగాణ శ్రీనివాస్ నాయక్ శాలువాతో సన్మా నించి అభినందనలు తెలియజేశారు.

ప్రతీ ఇంటికీ మిషన్ భగీరథ నీరు : ఆర్డీవో కృష్ణవేణి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతీ ఇంటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా సురక్షిత మంచినీరు అందిస్తున్నారని ఆర్డీఓ కె.క్రిష్ణవేణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్‌డబ్ల్యుఎస్ మిషన్ భగీరథ ఆధ్వర్యంలో మంచినీళ్ళ పండగ ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక గ్రామపంచాయతీ నుంచి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు వరకు ర్యాలీగా బయలుదేరారు. అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటుకు మునుపు తీవ్రంగా నీటి సమస్య ఉండేదని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో మిషన్ భగీరథ నీరు అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రజిత, ఉప సర్పంచ్ నీల ఐలయ్య, ఎపీఎం ప్రేమయ్య, పంచాయితీ కార్యదర్శి సత్యం, వార్డు సభ్యులు, అంగాన్ వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట



అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నమ్మిండ్ల స్వామి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపడుతున్న బస్సు యాత్ర ప్రారంభ యాత్ర మానుకోట పట్టణంలో నిర్వహించగా మండలంలోని వివిధ గ్రామాల చెందిన సీపీఐ శ్రేణులు విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీలైన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు,. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే పట్టించుకోని ప్రభుత్వ అధికారులు పేదలపై జులుం ప్రదర్శించడం దారుణమని వ్యతిరేకించారు.గృహలక్ష్మి పథకాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శారద, గ్రామ కార్యదర్శి చీకటి కవిత, కామ్రేడ్ కుక్కల సదయ్య, నాంపల్లి కవిత, కేశవులు, ఉమారాణి, శ్రీనివాసు వివిధ గ్రామాల చెందిన సిపిఐ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.